DATE: 09-07-2022

RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 87

పేజీలు - 08
వెల: రూ 5/-

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

శనివారం

09 జూలై, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



బిజెపి,ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ఎండగడదాం: కొప్పుల ఈశ్వర్ 5లో




వెనకబడిన వర్గాలకు సీఎం కేసీఆర్ ఆత్మ గౌరవం కుల సంఘాలకు భవన నిర్మాణ అనుమతి పత్రాలు 2లో



## జపాన్ మాజీ ప్రధాని
# షింజో అబే హత్య

- ఎన్నికల ప్రచారంలో ఉండగా దుండుగుడి కాల్పులు
- అక్కడే కుప్పకూలగా ఆస్పత్రికి తరలింపు
- చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ప్రకటన
- సుదీర్ఘకాలం జపాన్‌కు ప్రధానిగా సేవలు
- షింజో అబే మరణంపై జో బైడెన్, ప్రధాని మోడీ దిగ్భ్రాంతి
- నేడు ఒకరోజు సంతాప దినంగా ప్రకటన

**టోక్యో,జూలై8:** జపాన్ మాజీ ప్రధాని షింజో అబే హత్యకు గురయ్యారు. ఆయనపై శుక్రవారం ఉదయం హత్యాయత్నం జరిగింది. దుండగుడి కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ షింజోను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. నారా సిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి వెనుక నుంచి మిగతా 2లో..

# అమర్‌నాథ్‌లో పెను విషాదం

## అమర్‌నాథ్‌లో ఆకస్మిక వరదలు
## 15మంది మృతి, పలువురి గల్లంతు

- దేశవ్యాప్తంగా భారీవర్షాలు
- పలు రాష్ట్రాల్లో ముంచెత్తుతున్న వరదలు
- ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం
- అదుపుతప్పి నదిలో కొట్టుకుపోయిన కారు
- 9మంది మృతి.. ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు
- ముంబైని ముంచెత్తుతున్న వర్షాలు
- రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ,జూలై8:** దేశవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ఎడతెరిపిలేకుండా కురుస్తుంది. అమర్‌నాథ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ఆకస్మిక వరదలు ముంచెత్తడంతో ఇప్పటివరకు 15 మంది యాత్రికులు మృతి చెందినట్టు సమాచారం. పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. జమ్ముకశ్మీర్‌లోని అమర్‌నాథ్‌లో కుండపోత వర్షం కురుస్తోంది. వరదల ధాటికి అమర్‌నాథ్ యాత్రికుల గుడారాలు కొట్టుకుపోయాయి. గుడారాల్లో ఉన్న పదుల సంఖ్యలో యాత్రికులు గల్లంతయ్యారు. ఇప్పటివరకు 10 మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీసినట్టు అధికారులు వెల్లడించగా.. మృతుల సంఖ్య 15కి చేరినట్టు జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. మరో 40 మంది ఆచూకీ తెలియాల్సిఉందని సమాచారం. మిగతావారి కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టాయి. బాధితులను హెలికాప్టర్ల ద్వారా తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అమర్‌నాథ్ పరిసరాల్లో కుంభవృష్టి వర్షం కురుస్తుండటంతో సహాయకచర్యలకు కొంత ఆటంకమేర్పడింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ఐటీబీపీ అధికారులు చెబుతున్నారు. వరదల దృష్ట్యా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మిగతా 5లో..



## హైదరాబాద్‌లో కుండపోత

- జంటనగరాల్లో భారీ వర్షం
- కుండపోతగా కురుస్తున్న వర్షంతో రోడ్లపైకి నీరు
- హైదరాబాద్‌కు ఐఎండీ రెడ్ అలెర్ట్
- 9 జిల్లాల్లో హెచ్చరికలు జారీ
- 3 రోజులు అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడి..!
- రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు
- బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం
- చురుగ్గా కదులుతున్న రుతపవనాలు
- తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ వర్షం
- వర్షానికి గోడకూలి తల్లీ కూతుళ్లు మృతి
- సూర్యాపేటలో భారీ వర్షం
- ఆత్మకూరు మండలంలో 19సెంటీమీటర్లు నమోదు
- వరదనీటిలో చిక్కకున్న స్కూలు బస్సు
- స్థానికుల సాయంతో బయటపడ్డ విద్యార్థులు
- కాళేశ్వరం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద

**హైదరాబాద్,జూలై8:** సికింద్రాబాద్, హైదరాబాద్ జంట నగరాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది. లంగర్ హౌస్, గోల్కొండ, కార్వాన్, ఓయూ క్యాంపస్, లాలాపేట, తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్‌లో వర్షం కురుస్తున్నది. బోరబండ, అల్లాపూర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, ఈఎస్ఐ, ఎస్సార్‌నగర్, అమీర్‌పేట, రహమత్‌నగర్, వెంగళరావునగర్, యూసఫ్‌గూడ ప్రాంతాల్లోనూ మిగతా 5లో..

## రెవెన్యూ సదస్సులపై సీఎస్ సమీక్ష

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశం



**హైదరాబాద్,జూలై8:** సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సుల నిర్వహణపై కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు ఇతర రెవెన్యూ అధికారులతో సీఎస్ సోమేశ్ కుమార్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 15 నుంచి నిర్వహించే మండల స్థాయి రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. రెవెన్యూ సదస్సు షెడ్యూల్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. సదస్సుల నిర్వహణ వేదికల వద్ద మొబైల్ ఈ-సేవా కేంద్రం, ఇంటర్నెట్, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో అందే అన్ని దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని చెప్పారు. ఈ నెల 11న ముఖ్యమంత్రి నిర్వహించనున్న కలెక్టర్ల సమావేశానికి, జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో రావాలని కోరారు.

## రాజ్యసభ సభ్యుడిగా లక్ష్మణ్ ప్రమాణం

- అభినందించిన తెలంగాణ బీజేపీ నేతలు
- వెనకబడిన వర్గాలకు బీజేపీ గుర్తింపు ఇచ్చిందన్న లక్ష్మణ్

**న్యూఢిల్లీ,జూలై8:** యూపి నుంచి రాజ్యసభకు ఎంపీగా ఎన్నికైన డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మిగతా 5లో..

## గ్యాస్ ధరలపై రెండోరోజూ టీఆర్ఎస్ ఆందోళన

- వంటగ్యాస్ ధరలు తగ్గించకపోతే మరోపోరాటం
- కేంద్రం తీరుతో సామాన్యులకు తిప్పలు
- తెలంగాణ చౌరస్తాలో ఆందోళనలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్,జూలై8:** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలపై ప్రజలు భగ్గుమంటున్నారు. నిత్యావసర ధరలు పెంచుతూ సామాన్యుడి పొట్టగొడుతున్న బీజేపీ పార్టీ, ప్రధాని మోదీపై మిగతా 5లో..



## పోడురైతులకు పట్టాలు ఇవ్వాలి

రెవెన్యూ సదస్సుల్లో దీనిని చేర్చాలి

సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్,జూలై8:** ఈ నెల 15 నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సీఎం కేసీఆర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ రాశారు. గిరిజనులకు పట్టాలు ఇస్తామన్న హామీలను నిలుపుకోవాలని కోరారు. పోడు భూములకు పట్టాలపై తాము చేసిన పోరాటాల వల్లే ప్రభుత్వం మిగతా 5లో..

## రాహుల్‌ను ప్రధానిని చేయడమే వైఎస్‌కు నివాళి

హైదరాబాద్‌లో వైఎస్ స్మృతివనం ఏర్పాటు చేయాలి

వైఎస్ బాటలోనే ముందుకు సాగుతున్న తెలంగాణకాంగ్రెస్

వైఎస్ విగ్రహం వద్ద నివాళి అర్పించిన రేవంత్ తదితరులు



**హైదరాబాద్,జూలై8:** రాహుల్ గాంధీని ప్రధాని చేయడం వైఎస్సార్ చివరి కోరిక అని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబానికి నమ్మకమైన నాయకుడు, విశ్వాస పాత్రుడు వైఎస్సార్ అని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల్లో ఆదరణ పొందిన నేత అన్నారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చిన నాయకుడు వైస్సార్ అని చెప్పారు. రాహుల్ గాంధీనీ ప్రధాని చేసినప్పుడే వైఎస్సార్ ఆత్మకు శాంతి కలుగుతుందన్న రేవంత్ రెడ్డి.. వైఎస్సార్ గొప్ప రాజనీతజ్ఞుడు అన్నారు. వైఎస్సార్ కి హైదరబాద్‌లో స్మృతివనం లేకపోవడం మిగతా 2లో..

## అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి దారెటు?

## బిజెపి గూటికి హా..? కాంగ్రెస్ గూటికి హా..?

- వ్యతిరేకిస్తున్న బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి
- టిఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త రెడ్డి సామాజిక వర్గ నేతలకు బిజెపి గాలం...
- టికెట్ కేటాయింపుపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హామీ..?
- హుస్నాబాద్ నియోజకవర్గంలో నైరాశ్యంలో ఉన్న ప్రవీణ్ రెడ్డి వర్గానికి ఊరట...



అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఒడితల సతీష్ కుమార్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

తెలంగాణ కాంగ్రెస్..టిఆర్ఎస్ పార్టీలలో అసంతృప్తితో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలను బుజ్జగింపులతో, మంతనాలు జరిపి కాంగ్రెస్..బిజెపి పార్టీలు ఢిల్లీ వేదికగా రాజకీయాలు వేడెక్కాయి. ఈటెల చేర్పుల కమిటీకి నాయకుడుగా రావడంతో, కరీంనగర్ జిల్లాలో వేడి మరింత పెరిగింది. అందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని, ప్రస్తుత సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి గత వారం రోజుల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టుగా వార్తలు చర్చనీయాంశంగా మారాయి. కాకుంటే, బీవచె ఎన్నికల్లో టిక్కాట్టు హామీ ఇస్తే బిజెపి లో కూడా చేరినా ఆశ్చర్యం లేదని తెలుస్తుంది. ఇక్కడ బిజెపి కి కూడా బలమైన అభ్యర్థి లేదు. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ లో స్థానికంగా ఉన్నటువంటి కాంగ్రెస్ మిగతా 2లో..

## ప్రజానాడి



## జపాన్ మాజీ ప్రధాని
# షింజో అబే హత్య

మొదటిపేజీ తరువాయి..

వచ్చి తుపాకీతో కాల్చాడు. షింజో అబే ఛాతి, మెడలోకి బుల్లెట్లు దిగినట్లు తెలిసింది. అబేను హుటాహుటిన ఆస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. కానీ 67 ఏళ్ల షింజో అబే హాస్పిటల్‌లో ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ధ్రువీకరించారు. కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5.03 నిమిషాలకు షింజో మృతిచెందినట్లు హాస్పిటల్ వర్గాలు పేర్కొన్నాయి. షింజో అబే తన ప్రధాని పదవికి 2020లో రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన పదవికి రాజీనామా చేశారు. కానీ ఆయన



మాత్రం రాజకీయంగా చురుకుగానే ఉన్నారు. ఆయన రెగ్యులర్‌గా మీడియాలో కనిపించేవారు. కరెంట్ అఫైర్స్ గురించి చర్చించేందుకు ఆయన తరుచూ మీడియాలో కనిపించేవారు. నాటో సభ్యుల తరహాలోనే అణ్వాయుధాల షేరింగ్ అంశాన్ని జపాన్ చర్చించాలని ఫిబ్రవరిలో ఓ డిబేట్‌లో తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా అటాక్ చేసిన నేపథ్యంలో ఆయన ఆ అభిప్రాయాన్ని వినిపించారు. శుక్రవారం నారా పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సయమంలో ఓ ఆగంతకుడు షింజోపై కాల్పులు జరిపాడు. ఎగువ సభకు ఎన్నికల నేపథ్యంలో లిబరల్ డెమొక్రటిక్ పార్టీ తరపున షింజో ప్రచారం నిర్వహించారు. నారా తర్వాత క్యోటో, సైతామాలో ఆయన ప్రచారం చేయాల్సి ఉంది. జపాన్ పార్లమెంట్ ఎగువసభకు ఆదివారం ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం నారా నగరంలో లిబరల్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థుల తరపున అబె శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ క్రమంలో ఆయన వేదికపై ప్రసంగిస్తుండగా..ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.

రెండుసార్లు తుపాకీ పేలిన శబ్దం వచ్చింది. అబె భద్రతా సిబ్బంది వెంటనే నాటు తుపాకీ పట్టుకున్న 41 ఏళ్ల యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని నారా నగరానికి చెందిన టెట్సుయా యమగామిగా గుర్తించినట్లు తెలుస్తోంది. యమగామి 2002 నుంచి 2005 వరకు జపాన్ నౌకాదళంలోని సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ లో పనిచేసినట్లు సమాచారం. పోలీసుల విచారణలో అతడు నివ్వెరపరిచే విషయాలు చెప్పాడంటూ జపాన్ మీడియాలో కథనాలు వచ్చాయి. గతంలో ప్రధానిగా షింజో అబె అందించిన పాలన నచ్చకే .. ఆయనపై కాల్పులు జరిపానని పోలీసులతో యమగామి చెప్పాడని జపాన్ మీడియా పేర్కొంది. జపాన్ చరిత్రలో అత్యధికకాలం ప్రధానిగా చేసిన వ్యక్తిగా అబేకు గుర్తింపు ఉన్నది. 2006 నుంచి 2007, ఆ తర్వాత 2012 నుంచి 2020 వరకు ఆయన ఆ దేశ ప్రధానిగా చేశారు. షింజో అబేది పేరుగల కుటుంబం. ఆయన తండ్రి షింతారో అబే ఆ దేశ విదేశాంగ మంత్రిగా చేశారు. ఇక అబే తాత ఆ దేశ ప్రధానిగా చేశారు. మాజీ ప్రధాని నొబుషుకే కిషి మనవడే షింజో అబే. రాజకీయంగా షింజో ఫ్యామిలీకి ఘన చరిత్ర ఉంది. అయినా జపాన్ రాజకీయాల్లో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా షింజో కొనసాగారు. ప్రధానిగా ఉన్న సమయంలో షింజే తన ఆర్థిక విధానాలతో ఆకట్టుకున్నారు. విదేశాంగ,ఆర్థిక విధానాల వల్ల ఆయనకు ఎబినామిక్స్ అన్న పేరు వచ్చింది. షింజో అబే మరణంపై యూఎస్ఏ ప్రెసిడెంట్ జో బైడెన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నా స్నేహితుడు, జపాన్ మాజీ ప్రధాని షింజో అబే ఎన్నికల ప్రచారంలో ఉన్న సమయంలో కాల్చి చంపారనే వార్తతో దిగ్భ్రాంతికి లోనయ్యానని.. బాధపడ్డానని..ఈ విషాదకర సమయంలో అమెరికా జపాన్‌కు అండగా నిలుస్తుందని జో బైడెన్ అన్నారు. ఆయన మరణం జపాన్ దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టేసిందని ఆయన అన్నారు. అబేతో సన్నిహితంగా పనిచేసే అవకాశం లభించిందని బైడెన్ అన్నారు. ఇరు దేశాల మధ్య స్నేహం, ద్వైపాక్షిక సంబంధాలకు షింజో అబే కృషి చేశారని అన్నారు. ఇండో-పసిఫిక్ రీజియన్ భద్రతపై కీలకంగా పనిచేశారని జోబైడెన్ అన్నారు. జపాన్ ప్రజల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింసాత్మక దాడులు ఎప్పటికీ ఆమోదయోగ్యం కాదని జో బైడెన్ అన్నారు. షింజో అబే మరణంపై కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చాలా ఏళ్లుగా భారత్ కు అబే గొప్ప స్నేహితుడని కొనియాడారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాన్ని విస్తరించడానికి, పెంచడానికి పాటుపడ్డారని ఆమె అన్నారు. ఇది జపాన్ కే కాదు అంతర్జాతీయ సమాజానికి సంభవించిన దురదృష్టం సంఘటనల అని అన్నారు.

జపాన్ మాజీ ప్రధాని షింజో అబే తో ఉన్న ప్రత్యేక అనుబంధం దృష్ట్యా.. శనివారం ఒక్కరోజు సంతాపం దినం పాటించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. నా ప్రియమైన మిత్రుడు షింజో అబే ఇక లేరనే వార్త దిగ్భ్రాంతికి గురి చేసింది అని ప్రధాని మోదీ ట్విటర్ ద్వారా సంతాపం తెలియజేశారు. భారతదేశం-జపాన్ సంబంధాలను బలోపేతం చేయడంపై ఎల్లప్పుడూ మక్కువ చూపే ఆయన జపాన్-ఇండియా అసోసియేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. టోక్యోలో నా ప్రియమిత్రుడితో దిగిన రీసెంట్ ఫొటో అంటూ భారత ప్రధాని నరేంద్ర మోదీ ట్విటర్‌లో ఓ పోస్ట్ ఉంచారు. ఎన్నో ఏళ్లుగా ఆయనతో అనుబంధం కొనసాగిందని, ఇరు దేశాల మధ్య సంబంధాలు బలంగా ఉండేందుకు ఆయన ఎంతో కృషి చేశారని, తాజా పర్యటనలోనూ ఆయనతో ఎన్నో కీలకాంశాలపై చర్చించినట్లు ప్రధాని మోదీ.. షింజో అబే సేవలను గుర్తు చేసుకున్నారు.

## వెనకబడిన వర్గాలకు సీఎం కేసీఆర్ ఆత్మ గౌరవం

### కుల సంఘాలకు భవన నిర్మాణ అనుమతి పత్రాలు అందచేసిన మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్,జూలై8: తెలంగాణలో వెనకబడిన వర్గాలకు సీఎం కేసీఆర్ ఆత్మ గౌరవం కల్పించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఏక సంఘంగా ఏర్పడిన మున్నూరుకాపు, పెరిక, తెలంగాణ మరాఠ మండలి, కుమ్మరి శాలివాహన, విశ్వబ్రాహ్మణ, ఆరేటి క్షత్రియ కుల సంఘాలకు ఆత్మగౌరవ భవన నిర్మాణ అనుమతి పత్రాలను మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ కలిసి అందజేశారు. నగరంలోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ఇప్పటికే 24 కుల సంఘాలు ఏక సంఘంగా ఏర్పడి అనుమతి పత్రాలు తీసుకున్నాయని తెలిపారు. మిగతా కులాలు సైతం మరో వారం రోజుల్లోపు ఏక సంఘంగా ఏర్పడాలని పిలుపునిచ్చారు. ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. లేనిపక్షంలో వాటి నిర్మాణాలకు టెండర్లు పిలిచి వారం తర్వాత ప్రభుత్వమే చేపడుతుందని తెలియజేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా 41 కులాలకు హైదరాబాద్ నడిబొడ్డున వేల కోట్లు విలువ చేసే 82.30 ఎకరాల స్థలాన్ని కేటాయించడమే కాకుండా భవన నిర్మాణాన్ని సైతం ఆయా కుల సంఘాలకే అప్పగించి నిధుల్ని సైతం ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని వెనుకబడిన వర్గాల ఆత్మ గౌరవం సూచించేలా కులాల ఇష్ట ప్రకారం ప్రత్యేక నమూనాలతో భవనాలను నిర్మించుకోవాలన్నారు. ఈ ఆత్మగౌరవ భవనాలు హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఆయా కుల సంఘాలకు విద్యాపరంగాను, సామాజికంగానూ, సాంస్కృతికపరంగానూ, వసతిలో కూడా అత్యుత్తమ సేవలు అందిస్తాయన్నారు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబాపూలే చేసిన రీసెర్చ్ ప్రకారం మన కులాలన్నీ ఒకే ఇంటి నుండి ఉద్భవించాయని తెలిపారు. వృత్తుల పరంగా వేరుపడి తర్వాత కులాల రూపాన్ని సంతరించుకున్నాయన్నారు. అందుచేత వెనుకబడిన వర్గాలంతా ఒక్కటే అని, ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కులంలో ఎదిగే వాళ్లకు అండగా నిలబడాలి కానీ అడ్డుపడకూడదని ఆకాంక్షించారు. కుల రహిత సమాజం కోసం పాటుపడుతూ




కులాంతర వివాహాలు ప్రోత్సహించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోద్బలంతో ఒకే తాటిపైకి వచ్చిన వెనుకబడిన కులాలు ఇకముందు అదే ఆత్మగౌరవాన్ని ప్రదర్శించాలన్నారు. టీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ వేలకోట్ల విలువైన స్థలాల్ని, నిధుల్ని వెనుకబడిన వర్గాలకు ఇచ్చారని పేర్కొన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కులం ఆత్మగౌరవం ప్రతిఫలించేలా భవన నిర్మాణాలను చేసుకోవాలన్నారు. మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ.. కుల సంఘాల్ని ఆత్మగౌరవ భవనాల కోసం ఏకతాటిపైకి తెచ్చిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి గంగుల కమలాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఐక్యంగా ఉండడం అభివృద్ధికి దారితీస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయం కూడా అదే అని అన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ అనుమతి పత్రాలు అందుకున్న కుల సంఘాలు మంత్రులను, ఇతర ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కోరుకంటి చందర్, సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్, జల వనరుల సంస్థ ఛైర్మన్ వి.ప్రకాశ్, బీసీ కమిషన్ సభ్యుడు ఉపేంద్ర, ఇతర బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, ఆరు కుల సంఘాల నేతలు ప్రతినిధులు, పెద్ద ఎత్తున బీసీలు పాల్గొన్నారు.

## అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి
# దారెటు?

మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉన్న బొమ్మ శ్రీ రాం చక్రవర్తి,తన ఉనికికి ప్రమాదం వస్తుందని గ్రహించి, ప్రవీణ్ రెడ్డి చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, రేవంత్ రెడ్డిని హైదరాబాద్ వెళ్లి మరి అనుచరగణం తో కలిసి తన అసంతృప్తిని తెలిపారు. నియోజకవర్గంలోని మండల స్థాయి అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ తో పాటు ముఖ్య నాయకులంతా ప్రవీణ్ రెడ్డి చేరికను వ్యతిరేకిస్తూ సమావేశాలు నిర్వహించి నిన్నటి రోజున పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నీ నేరుగా కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని రోజులుగా చేరుతున్న వారంతా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో రేవంత్ రెడ్డి, రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తున్నారని.. బీసీ సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాలను కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రభావితం లేకుండా చూడాలని ప్రయత్నం జరుగుతున్నట్టుగా రాష్ట్ర బీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది.

తెలంగాణలో ఉన్నటువంటి 119 స్థానాల్లో బీసీలకు 33 సీట్లు కేటాయించే సాంప్రదాయం కాంగ్రెస్ లో ఉండగా, ఈసారి 50 సీట్ల వరకు ఇవ్వాలంటూ నినాదాన్ని తీసుకొస్తున్నతరుణంలో, బీసీ నాయకత్వం ఉన్న చోట, రెడ్డి నాయకత్వాన్ని ప్రోత్సహించే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ అయిన తర్వాత టిడిపిలో ఉన్నటువంటి ఎన్టీరామారావు, చంద్రబాబు నాయుడు పార్టీలో బీసీలకు ప్రాధాన్యత ఇస్తే, అదే కోణంలో కాంగ్రెస్ లో కూడా బీసీలకు కూడా ప్రాధాన్యం కల్పిస్తారని ఆశించారు. కానీ బీసీలు ఉన్న చోటనే ఎలాంటి సమస్యలు లేకున్నా కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ గెలిచే సీట్లలో ఉన్నటువంటి నియోజకవర్గం హుస్నాబాద్ ఉండటంతో, అలాంటి చోట ఉన్న నాయకత్వానికి మద్దతు ఇవ్వాల్సింది పోయి, రెడ్డి నాయకత్వాన్ని ప్రోత్సహించే పనులు చేస్తూ పార్టీ బలోపేతం కోసం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డిని చేర్చుకుంటున్నామంటూ హుస్నాబాద్ నాయకులకు పిసిసి వర్గం తెలపడం హాస్యాస్పదంగా ఉందనే విమర్శలు వస్తున్నాయి.

స్థానిక నాయకత్వమే వ్యతిరేకతను కనబరుస్తున్న సమయంలో ప్రజల్లో కూడా ప్రవీణ్ రెడ్డి యొక్క చేరిక పై నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. ప్రవీణ్ రెడ్డి కి గత ఎన్నికల్లో ఆశించినట్టుగా కాంగ్రెస్ టికెట్ రాకపోగా పొత్తులో భాగంగా సిపిఐ కి పోగ, అధికార పార్టీ ప్రలోభానికి, బ్యాంకు చేజారిపోతుందని పసిగట్టి ప్రవీణ్ రెడ్డి తెరాసలో చేరారని, తనకున్నటువంటి ముల్కనూర్ కోఆపరేటివ్ మిల్క్ డైరీ నుంచి పాల ఉత్పత్తి పై అలాగే పాలధారపై ప్రభుత్వం పశువుల పంపిణీ కూడా ఇక్కడి నుంచే చేయడం జరిగింది. అప్పుడు టిఆర్ఎస్ ప్రోత్సాహంతో పార్టీలో చేరిన ప్రవీణ్ రెడ్డి వెంట చెప్పుకోదగ్గటువంటి నాయకులు ఎవరు చేరకపోగా, వారితో పోయినటువంటి వారికి కూడా కనీసం స్థానిక సంస్థల్లో ఒక్క టికెట్ కూడా ఇప్పించుకోలేదు. గెలిచిన అరకొర ఒకరిద్దరు నాయకులు కూడా వారి వ్యక్తిగత చరిష్మాతోనే గెలిచారు. అంటే కానీ, ప్రవీణ్ రెడ్డి ప్రభావంతో కాదని, టిఆర్ఎస్ లో చేరిన రోజు నుంచి ప్రవీణ్ రెడ్డినీ దూరం పెట్టి.. అవకాశాల కోసం వెళ్ళినటువంటి ప్రవీణ్ రెడ్డిని ప్రోత్సహిస్తే ఎప్పటికైనా ముప్పు అని తెలిసిన స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఆయన అనుచర గణం సైతం ప్రవీణ్ రెడ్డిని ప్రోత్సహించలేదని..ఇదే అదనుగా భావించి భవిష్యత్తులో ప్రవీణ్ రెడ్డి టిఆర్ఎస్ నుంచి టికెట్ అడిగే అవకాశం కూడా ఉంటుందని భావించి ముందస్తుగానే కట్టడి చేశారనే ప్రచారం ఉంది. ఇక ప్రవీణ్ రెడ్డి మూడు సంవత్సరాల వరకు వేచి చూసి బలంగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరి, మళ్లీ ఎలాగో టికెట్ సంపాదించి పోటీలో ఉండాలని భావించినప్పటికి,ఆయన నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఇవ్వమని వారు పార్టీలో చేరిన కూడా ఎవ్వరము సహకరించమని, ఆయన చేరిక మాకు ఇష్టం లేదని వారి చేరికకు మేము వ్యతిరేకమని.. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ప్రెస్ మీట్ పెట్టి, మరీ సామాజిక మాధ్యమాల్లో బహిరంగం గానే విమర్శించారు.

విషయం తెలుసుకున్న అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, గత రెండు రోజుల నుంచి తర్జనభర్జన పడుతూ ఈ వ్యతిరేకతను ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ లో చేరిక వలన నష్టమే తప్ప లాభం జరిగేది లేదని గమనించి తన మిత్రుడు,కుటుంబ సభ్యుడు మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసినట్టు తెలుస్తుంది. విశ్వేషర్ రెడ్డి, ఇటీవల ప్రధాని మోడీ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే.ఆయన ద్వారానే కేంద్ర సహాయక మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి ప్రవీణ్ రెడ్డి, విషయం తెలుపగా వారు సానుకూలంగా స్పందించి, వెంటనే పార్టీలో చర్చిస్తామని, ప్రవీణ్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో బిజెపి నుంచి బరిలో దింపి విజయం సాధించే దిశగా కృషి చేద్దామని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో చర్చించినట్లుగా సమాచారం. దీనికి సానుకూలంగా ప్రవీణ్ రెడ్డి తో పాటు వారి వర్గీయులు కూడా మద్దతు తెలుపుతున్నారని తెలిసింది. బిజెపి పార్టీలో రెడ్డి నాయకత్వంకు మంచి అవకాశాలు దక్కుతాయని, మీరు సిద్ధం కండి అని ప్రవీణ్ రెడ్డితో కిషన్ రెడ్డి మాట్లాడినట్లుగా కూడా ప్రచారం జరుగుతోంది. ఒకటి రెండు రోజుల్లో హుస్నాబాద్ పార్టీ ఫిరాయింపుల పంచాయతీ కొలిక్కి రానున్నట్లు తెలుస్తుంది. ప్రవీణ్ రెడ్డి కూడా ఢిల్లీ స్థాయిలో తనకు ఉన్నటువంటి ఇన్ఫో సంబంధాలు కూడా వాడుతున్నట్లుగా తెలుస్తుంది. మరో కొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే అవకాశం ఉండటంతో, ఇప్పటి నుంచే హుస్నాబాద్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మార్పులు చేర్పులకు గురవడం ఖాయం. ఈ నేపథ్యంలో ప్రవీణ్ రెడ్డి బిజెపి లో చేరతారా.. లేక కాంగ్రెస్ లోకి లాబీయింగ్ చేసి వెళతారా అనేది తేలాలంటే మరో కొద్ది రోజులు వేచిచూడక తప్పదేమో ? .

## రాహుల్‌ను ప్రధానిని చేయడమే
# వైఎస్‌కు నివాళి

మొదటిపేజీ తరువాయి..

అవమానకరం అన్నారు. కులసంఘాల భవనాలకు స్థలాలు ఇస్తున్న ప్రభుత్వం .. అలాగే వైఎస్సార్ స్మృతి వనం నిర్మించాలన్నారు. లేకపోతే 12 నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వైఎస్సార్ స్మృతి వనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. పీవీ, ఎన్టీఆర్, మర్రి చెన్నారెడ్డిల మాదిరి.. హైదరాబాద్‌లో వైఎస్ స్మృతీవనాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ చేయకుంటే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్‌లో వైఎస్ స్మృతీవనం నిర్మిస్తామని తెలిపారు. వైఎస్సార్ స్ఫూర్తి తో పని చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలో వైఎస్ఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారని రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పంజాగుట్టలో వైఎస్ విగ్రహానికి తెలంగాణ కాంగ్రెస్ నివాళులర్పించింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... వైఎస్ చేపట్టిన నీటి ప్రాజెక్టులు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. రాహుల్ గాంధీని దేశానికి ప్రధానిని చేయటం తన లక్ష్యమని వైఎస్ఆర్ చెప్పేవారని గుర్తుచేశారు. వైఎస్ఆర్ ఆలోచనల మేరకు రాహుల్‌ను ప్రధానిని చేసే వరకు విశ్రమించమని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ ఆలోచనలను తెలంగాణ కాంగ్రెస్ ముందుకు తీసుకెళ్తోందన్నారు. కాంగ్రెస్ అధిష్టానానికి వైఎస్ అత్యంత విశ్వాసపాత్రుడని అన్నారు. మాట ఇస్తే ఎన్ని కష్టాలొచ్చినా మడప తిప్పని నేత రాజశేఖరరెడ్డి అని అన్నారు. వైఎస్ఆర్ మన మధ్య లేకపోవడం బాధాకరమని రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు. మాట ఇస్తే.. మాట తప్పని నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలంగాణ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. వైఎస్ఆర్ చూపిన మార్గంలో తెలంగాణ కాంగ్రెస్ ముందుకు వెళ్తోందని, కష్టపడి పనిచేస్తున్నామన్నామని అన్నారు. వైఎస్ఆర్ హయంలో అప్పటి ఏపీ అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే ముందుందన్నారు. నిరు పేదలకు ఇళ్ళు, రాజీవ్ ఆరోగ్య శ్రీ ఇచ్చిన మహా నాయకుడు వైఎస్ అని కొనియాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞాన్ని ప్రస్తుత పాలకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వైఎస్ కట్టిన ప్రాజక్ట్‌ల వలనే వ్యవసాయానికి నీళ్ళు అందుతున్నాయన్నారు. రైతుల కోసం ఉచిత కరెంటు గురించి మొదట ఆలోచన చేసి.. అమలు చేసింది వైఎస్ఆర్ అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప మానవతావాది అని సీనియర్ నేత షబ్బీర్ అలీ అన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు వైఎస్ఆర్ పుణ్యమే అన్నారు. వైఎస్ వలనే హైదరాబాద్‌కు మెట్రో రైల్, పీవీ ఎక్స్‌ప్రెస్ వే, కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత వైఎస్‌దే అన్నారు. రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని సీఎం కేసీఆర్ పని చేయాలని షబ్బీర్ అలీ సూచించారు. ఈ కార్యక్రమంలో కెవిపిరామచంద్రారవు, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి ముందస్తు వ్యూహం

### ద్రౌపది ముర్ము ఎన్నిక సునాయాసంగా జరిగేలా ప్లాన్
### ఎంపిలంతా రెండ్రోజుల ముందే హస్తినకు చేరుకునేలా ఆదేశాలు

న్యూఢిల్లీ,జూలై8: రాష్ట్రపతి ఎన్నికలను అధికార ఎన్డీఏ.. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. తమ అభ్యర్థి ద్రౌపది ముర్ము ఎన్నిక.. సాఫీగా సాగేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. తమ పార్టీకి చెందిన సభ్యుల ఓట్లన్నీ పోలయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. అందుకోసం ముందుగానే దిల్లీకి రావాలని పార్టీ ఎంపీలకు.. వర్తమానం పంపినట్లు తెలుస్తోంది. దేశ ప్రథమ పౌరుడు, రాష్ట్రపతిని ఎన్నుకునేందుకు మరో 10రోజుల్లో పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అధికార ఎన్డీఏ సర్కారు తాము పోటీకి దించిన అభ్యర్థి ద్రౌపది ముర్ము విజయం నల్లేరు మీద నడకలా మార్చేందుకు పావులు కదుపుతోంది. ఈ ఎన్నికల్లో భాజపా ఎంపీలంతా పాల్గొనేందుకు.. ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు ప్రారంభించింది.



అందులో భాగంగా భారతీయ జనతాపార్టీ పార్లమెంట్ సభ్యులంతా రెండురోజులముందే దిల్లీకి చేరుకునేలా ఆదేశాలు జారీచేసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఎంపీలంతా ఈనెల 16నే హస్తినకురావాలని, 18వ తేదీ వరకు అక్కడే ఉండేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ 2రోజుల్లో రాష్ట్రపతి ఎన్నిక గురించి ఎంపీలకు అవగాహన కల్పిస్తారు. ఓటు ఎలా వేయాలనే విషయమై శిక్షణ ఇవ్వనున్నట్లు భాజపా వర్గాలు పేర్కొన్నాయి. ఈనెల 16న పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. ఎంపీలకు విందు ఏర్పాటు చేసినట్లు తెలిపాయి. ఈనెల 18న రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. అధికార పార్టీ నుంచి ద్రౌపది ముర్ము.. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా యశ్వంత్ సిన్హా బరిలో ఉన్నారు. ఈనెల21న ఫలితాలు వెల్లడి కానున్నాయి.ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఈ ఎలక్టోరల్ కాలేజీలో ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యులుగా ఉంటారు. ప్రస్తుతం ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం సభ్యుల సంఖ్య 4,809కాగా.. వారి ఓటు విలువ 10,86,431. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభల సభ్యులకు మాత్రమే ఓటుహక్కు ఉంటుంది. పార్లమెంటు, శాసనసభలకు నామినేటైన సభ్యులు, ఎమ్మెల్సీలకు ఓటుహక్కు ఉండదు. ఓటు చెల్లుబాటు కావాలంటే తొలి ప్రాధాన్యత సంఖ్యను తప్పనిసరిగా మార్క్ చేయాలి. ప్రథమ ప్రాధాన్యత సంఖ్య వేయకుండా, ఇతర ప్రాధాన్యత నంబర్లు వేస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదు. ఓటు వేయటానికి ఎన్నికల సంఘం ప్రత్యేక పెన్ను ఇస్తుంది. ఎలక్టోరల్ సభ్యులు ఆ పెన్నుతో మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది.

## హీరో చియాన్ విక్రమ్ గుండెపోటు

### చెన్నై ఆస్పత్రికి తరలింపు

చెన్నై,జూలై8: స్టార్ హీరో చియాన్ విక్రమ్ గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. విక్రమ్‌కు ఐసీయూలో వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు తమిళ మీడియా పేర్కొంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. సాయంత్రం 6 గంటలకు జరగాల్సిన పొన్నియిన్ సెల్వన్ టీజర్ లాంచ్‌కి విక్రమ్ హాజరు కావాల్సి ఉండగా ఇలా జరగడంతో ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తమిళనాట ఉన్న స్టార్ హీరోల్లో చియాన్ విక్రమ్ కూడా ఒకరు. భాషతో సంబంధం లేకుండా విక్రమ్ తమిళం, తెలుగు, హిందీలో సినిమాలు చేస్తూ దేశవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. అటు తెలుగులోనూ విక్రమ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. విక్రమ్ ఆరోగ్యంపై వచ్చిన వదంతులను ఆయన సన్నిహిత వర్గాలు మాత్రం కొట్టిపారేశాయి. ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరమేమి లేదని తెలిపారు.

## ఒడిషాలో పర్యటించిన ద్రౌపది ముర్ము

భువనేశ్వర్,జూలై8:రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు కూడగట్టేందుకు అన్ని పార్టీల అధినేతలతో ఎన్డీఏ అభ్యర్థి ముర్ము సమావేశమవుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవరాం సొంత రాష్ట్రం ఒడిశాకు వచ్చిన ఆమె.. నవీన్ పట్నానాయక్‌తో భేటీ అయ్యారు. అసెంబ్లీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి బీజేడీ ఎమ్మెల్యేలంతా హాజరయ్యారు. ద్రౌపది ముర్మును నవీన్ పట్నానాయక్ సత్కరించారు. ఇప్పటికే ముర్ముకు మద్దతు ప్రకటించిన బీజేడీ, మిగతా సభ్యుల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒడిశా అసెంబ్లీలో ప్రస్తుతం బీజేడీకి 112 మంది సభ్యుల బలం ఉంది. బీజేపీకి 22 మంది సభ్యులు ఉన్నారు. ఇక ఒకరు స్వతంత్రులు కాగా.. మరొకరు వాపక్షాలకు చెందిన వ్యక్తి ఉన్నారు. తర్వాత బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశమైన ముర్ము.. అక్కడ నుంచి యూపీకి బయల్దేరారు. ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్.. ఆమె ఘన స్వాగతం పలికారు. అనంతరం సన్మానించారు. ద్రౌపది ముర్ము.. ఒడిశాకు చెందిన వారే కావడం వల్ల.. రాష్ట్రపతి ఎన్నికల్లో ఆమెకు మద్దతు తెలపనున్నట్లు ఇప్పటికే సీఎం నవీన్ పట్నాయక్ ప్రకటించారు.

## ఇంజినీరింగ్ కాలేజీలో కొత్త కోర్సులకు ఏఐసీటీఈ అనుమతి

### ఏఐసీటీఈ నుంచి ఓయూ కళాశాలకు ఉత్తర్వులు

హైదరాబాద్,జూలై8: ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల ప్రారంభించిన మైనింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ (ఏఐ అండ్ ఎంఎల్) విభాగాల్లో ప్రవేశపెట్టిన యూజీ, పీజీ కోర్సులకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) అనుమతి లభించింది. ఈ మేరకు ఏఐసీటీఈ నుంచి కళాశాలకు ఉత్తర్వులు పంపించారు. ఇప్పటికే విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఆరు డిగ్రీ కోర్సులు, 18 పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల అనుమతుల పొడగింపునకు కూడా ఆమోదముద్ర వేసింది.

మార్కెట్‌లో డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో మైనింగ్ ఇంజినీరింగ్, ఏఐ అండ్ ఎంఎల్ ఇంజినీరింగ్ లలో యూజీ కోర్సుతో పాటు, పీజీ ప్రోగ్రామ్ ఇన్ మైనింగ్ ఇంజినీరింగ్ కోర్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ మాట్లాడుతూ.. ఈ గుర్తింపు తమకు ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ఈ గుర్తింపులో అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థుల పాత్ర కీలకమని, వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈసీఈ విభాగంలో యూజీ కోర్సులో విద్యార్థుల సంఖ్యను 50 నుంచి 60 కి పెంచుకునేందుకు సైతం అనుమతి లభించిందని పేర్కొన్నారు. నూతన ఎంఈ కోర్సుకు గుర్తింపు, ఆమోదం లభించినందున గేట్ అర్హత కలిగిన విద్యార్థులకు ఏఐసీటీఈ స్కాలర్‌షిప్ వచ్చేందుకు మార్గం సుగమమైందన్నారు.

## బిజెపి,ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ఎండగడదాం: మంత్రి కొప్పుల ఈశ్వర్

### కేసీఆర్ విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలకు మరింత ప్రచారం కల్పిద్దాం: మంత్రి కొప్పుల ఈశ్వర్

### ధర్మపురి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ శిక్షణా శిబిరంలో మంత్రి కొప్పుల ఈశ్వర్



హైదరాబాద్ జులై 08(ప్రజా మంటలు) : బిజెపి, కాంగ్రెసు,ఇతర ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మనమందరం మరింత సమర్ధవంతంగా ఎండగట్టాల్సిన అవసరం ఉందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.నగరంలోని టూరిజం ప్లాజాలో శుక్రవారం ధర్మపురి నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా వారియర్స్ కు ఒక రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేయడాన్ని, చేస్తుండడాన్ని ప్రపంచమంతా గుర్తించి ప్రశంసిస్తున్నా, బిజెపి, కాంగ్రెసు నాయకులు దుష్ప్రచారానికి పాల్పడడం తీవ్ర బాధాకరమన్నారు.బిజెపి మరి పనిగట్టుకుని తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నది, కేంద్రంలో అధికారంలో ఉన్నామన్న గర్వంతో ఆ పార్టీ నాయకులు దుందుడుకు వైఖరి ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు.బిజెపి రైతు, కార్మిక,మహిళ,యువజన,విద్యార్థి, మైనారిటీ,ఎస్సీ, ఎస్టీ, బీసీ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. అన్ని వర్గాల సంక్షేమం,సముద్ధరణకు,అన్ని రంగాల సర్వతోముఖాభివృద్ధికి కేసీఆర్ చేస్తున్న కృషి గురించి మరింత విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొప్పుల చెప్పారు. ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ, సోషల్ మీడియా ను ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాలను తిప్పిగొడదామన్నారు.సతీష్ రెడ్డి మాట్లాడుతూ,సోషల్ మీడియా వినియోగంలో ధర్మపురి యువత చాలా చురుకుగా ఉందని, మరింత శ్రద్ధ చూపితేే రాష్ట్రం మొత్తం మీద నంబర్ వన్ గా నిలుస్తుందన్నారు.

## ఈద్గా వద్ద పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల జూలై 08 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో రానున్న బక్రీద్ పండుగ



పర్వ దినం పురస్కరించుకొని ఈద్గా వద్ద పారిశుధ్య పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్, పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, ముస్లిం కమిటీ అధ్యక్షులు బారీ, మైనార్టీ నాయకులు మోసిన్, రిజ్వన్, ముకీమ్, అహమ్మద్, కమాల్, తెమ్మడ్, పిన్ను, మతిన్, రహీమ్, నాయకులు బాలే శంకర్, ఎంఐఎం అధ్యక్షులు నదీమ్, కౌన్సిలర్ లు శివ కేసరి బాబు, రాజీ, కమిషనర్ స్వరూప రాణి, డిఈ రాజేశ్వర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**జనగామ జూలై 08 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి



జయంతి వేడుకలు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, ఓబీసీ సెల్ జనగామ జిల్లా చైర్మన్ లోక్కుంట్ల ప్రవీణ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయం లో చేసిన అభివృద్ధి పనులు, 108,1 04, ఆరోగ్య శ్రీ,ఇందిరమ్మ ఇండ్లు,ఫీజ్ రియంబర్స్ మెంట్, ఉచిత కరెంట్, మహిళలలకు వడ్డీ లేని రుణం, పంట రుణ మాఫీ, పంట గిట్టుబాటు ధర, ఉపాధి హామీ, ప్రాజెక్టులు, రెండు రూపాయలకు కిలో బియ్యం, ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదల,రైతుల పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చిన మహానేత మన రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌదరం ఎంపిక సలేంద్ర శ్రీనివాస్, జిల్లా నాయకులు పట్టూరి శ్రీనివాస్, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, వడ్లకొండ గ్రామశాఖ అధ్యక్షుడు దండబోయిన ధర్మేందర్ మరిగడి గ్రామశాఖ అధ్యక్షుడు వట్నాల రామకృష్ణ, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, పట్టణ నాయకులు పిట్టల రాజు, కొండ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సౌద మహేష్, అజం, వికలాంగుల సంఘము జనాగమ జిల్లా నాయకులు మేకల సమ్మయ్య, ఎదునూరి యాదగిరి పాల్గొన్నారు.

## మిత్రుని మరణం

**కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మిత్రులు**

**కొడిమ్యాల జూలై 08 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల



కేంద్రంలోగత వారం రోజుల క్రింద కొడిమ్యాల గ్రామస్తుడు మా తోటి మిత్రుడు ఎడెల్లి బాబు (ఎలక్ట్రిషన్) 03/07/2022 రోజున జగిత్యాలలో ఎలక్ట్రిక్ విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాడు. అతనికి భార్య ముగ్గురు పిల్లలు వున్నారు. చిన్న వయస్సులో కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడం జరిగింది అని తెలుసుకున్న అతని కొడిమ్యాల జెడ్పిహెచ్ఎస్ 2003-04 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు ఎడేల్లి బాబు కుటంబానికి ఆర్థిక సహాయం 50, 000/- యాభైవేల రూపాయలు మరియు నిత్యావసరాల సరుకులు అందించారు. ఇట్టి కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ కొడిమ్యాల 2003 %ಡ% 2004 ఎస్ఎస్సి మిత్రులు పాల్గొన్నారు.



**శానిటేషన్ సిబ్బంది కి రైన్ కోట్స్ అందజేసిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి. నిత్యం ఎంతో కష్టపడుతూ వర్షంలో తడుస్తూ పని చేస్తున్న మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ చైర్పర్సన్ రేన్ కోర్ట్స్, గ్లౌజెస్ అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ పంబాల రాము, అస్మా అంజూమ్ షేకిల్, కండ్లపెల్లి దుర్గయ్య, కమిషనర్ స్వరూపరాణి, డిఈ రాజేశ్వర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**

### నాడు న్యూస్ లీడర్‌గా రాణించిన

## నేటి అధ్యా పకులు,వ్యాఖ్యాత, కవి డాక్టర్ వేముల సదానందం

సువిశాలమైన ప్రపంచంలో ఎక్కడ ఏ సంఘటనలు, వింతలు, విశేషాలు, ఆశ్చర్య, అద్భుత కార్యాలు మరెన్నో జరిగినా సమాజానికి చేరవేయడంలో దృశ్య, శ్రవణ ప్రసార మాధ్యమాలదే ప్రధాన భూమిక అనేది జగమెరిగిన సత్యం. ఇలాంటి కథనాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో విడమరచి వివరించడానికి భాష మరియూ వ్యాఖ్యానం పైచేయిగా నిలుస్తాయి. వ్యాకరణ శుద్ధితో వినసొంపుగా అర్థవంతంగా మాట్లాడే విధానం, ఆసక్తి రేపే ఆకర్షణీయమైన వార్తలు విజ్ఞానానికి మూలం. ఇలాంటి వార్తలు చదివే వ్యాఖ్యాత ముఖ కవళికలతో పరిచయం చేసి మరోమారు వీరి నోటి నుండే వార్తలు వింటే ఎంత బాగుంటుందోనని శ్రోతల అభిమానం చూరగొనే వారు కొద్ది మంది మాత్రమే కనిపిస్తారు. అ కొద్ది మందిలో ఒకరై...నాడు న్యూస్ రీడర్‌గా రాణించారు, నేడు అధ్యాపకులుగా తరగతి గదులలో విద్యార్థులను ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చిదిద్దుతూనే సమాజ మార్పుకోసం సాహిత్య రంగంలో కవితలను సృజిస్తూ జనగామలో స్థిరపడిన అధ్యాపకులు, వ్యాఖ్యాత, కవి డాక్టర్ వేముల సదానందం. ఎం.ఎస్సీ మాథ్స్, ఎం.ఎస్సీ, సైకాలజీ, ఎం. ఏ ఆస్ట్రాలజీ, ఎం.ఇడి, పి.హెచ్.డి. పూర్తి చేశారు.



తెలంగాణ రాష్ట్రములోని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు నుండి బీఈడీ కళాశాలలో అధ్యాపకులు గా సేవలందించేందుకు సదానందం జనగామ కు వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. తెలుగులో వార్తలు చదవడమంటే సదానందంకు ఎంతో ఇష్టం. ఈ నేపథ్యంలో సిటీ కేబుల్ , జె.ఎన్.టీవీ లాంటి లోకల్ ఛానళ్లలో వార్తలు చదివి మంచి గుర్తింపు పొందిన సదానందం పాటలు పాడే గాయకుడు కూడా. మానవ జీవిత పరిణామక్రమంలో కళ,సాహిత్యం ముడిపడి ఉన్నాయని నమ్ముతూ అందుకే ప్రతి వ్యక్తి సహజంగా కళాకారుడే అన్న అభిప్రాయంతో కళలపై అమితమైన ప్రేమ కలిగి ఉన్న చక్కని సృజనశీలి సదానందం.

"దేశభాషలందు తెలుగు లెస్స" అంటూ మాతృ భాషపై ఉన్న మమకారంతో గట్టి పట్టుదలతో అనేక సాహితి, సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు, సమావేశాలు, ఉత్సవాలు, వేడుకలు, అవతరణ దినోత్సవం లాంటి కన్నుల పండుగగా జరిగే ఎన్నో వేడుకల్లో తనదైన శైలిలో వ్యాఖ్యాతగా వ్యవహరించి ప్రముఖుల ప్రశంసలు, మన్ననలు పొందిన నాటి న్యూస్ రీడర్,నేటి కవి, వ్యాఖ్యాత సదానందం. జి. వై. గిరి పౌండేషన్, కవి హృదయం సాహిత్య వేదిక సంయుక్తంగా జనగామలో నిర్వహించిన మాతృభాష దినోత్సవం సందర్భంగా "తెలంగాణ భాషలో ముచ్చట్లు" కార్యక్రమం లో అచ్చమైన తెలంగాణ మాండలీకాలతో మేడారం జాతర వెళ్లి వచ్చిన తీరు స్వీయానుభవం రాసి వినిపించిన కథనం అనాటి కవులను, కళాకారులను అలరించి ఆ కార్యక్రమానికి ప్రత్యేకమైన అకర్షణగా నిలిచింది. టీచర్ ఎడ్యుకేటర్ గా వందలాది మంది, బి.ఇడి, డి.ఇడి విద్యార్థులకు సైకాలజీ, గణిత బోధనా పద్ధతులు సబ్జెక్ట్ లను బోధించారు. తన బోధన ద్వారా ఎంతో మంది చాత్రోపాధ్యాయులను అధ్యాపక వృత్తిపై ఆసక్తి కలిగించి ఇదే వృత్తిలో కొనసాగి స్థిర పడేలా వెన్నుతట్టి ప్రోత్సహించిన సదానందం స్ఫూర్తిదాయకమైన ప్రేరణ కలిగించారు. అంతే కాదు ముత్యాల్లాంటి అక్షరాలతో అందమైన తెలుగు చేతి వ్రాత వ్రాయడం ఆయన సొంతం. బోధనారంగంలో తన గురువు ప్రొఫెసర్ ఎస్. రామ్ కిషన్ రావు నిరంతర పర్యవేక్షణ, మార్గదర్శకత్వంలో గత 25 సంవత్సరాలుగా అధ్యాపక వృత్తిలో సదానందం కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఇంటర్, హైస్కూల్ స్థాయిలో విద్యార్థులకు గణిత శాస్త్రం బోధిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ఇదే క్రమంలో తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం, టిపియుస్ నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు అందుకున్నారు. సంతోషం కలిగినా, బాధ కలిగినా కవితాత్మకంగా వ్యక్తపరిచి సంతృప్తిని పొందే సదానందం వివిధ సందర్భాలలో అనేక రకాలుగా " సావధాన్", "ఆదర్శం", "అనురాగమా నీవెక్కడ", "జ్ఞాపకం," " పరవశం", " ఆర్తనాదం", "ఆకాంక్ష", "ప్రయాణం" లాంటి శీర్షికలతో సందర్భోచితంగా అనేక కవితలు వ్రాసారు. పలు జాతీయ స్థాయి విద్యా సెమినార్ లలో పాల్గొని వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఉన్నత విద్యను అభ్యసించడంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి 2013 సం.లో విద్యా విభాగం నుండి ప్రొఫెసర్ మధుమతి పర్యవేక్షణలో డాక్టరేట్, పి.హెచ్ డి పట్టా అందుకున్నారు సదానందం. తెలుగు సాహిత్యంలోనీ నానీల ప్రక్రియపై ప్రత్యేక ఆసక్తితో సుమారు150కి పైగా నానిలతో పుస్తక రూపంలో తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కళారహితమైన జీవితం ఉండదని, కళ మానవుని జీవన విధానంతో ముడిపడి ఉంటుందని, అది మనిషిని ఆత్మ విశ్వాసంతో, ఆత్మ సంతృప్తితో ముందుకు నడిపిస్తుంది అని బలంగా నమ్ముతూ అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ కవిగా, వ్యాఖ్యాతగా పేరు ప్రఖ్యాతులు పొందుతున్న డాక్టర్ వేముల సదానందం ముందు ముందు మరిన్ని కీర్తి శిఖరాలు అధిరోహించాలని ఆశిద్దాం.

గుడికందుల కృష్ణ , 9440973305
ప్రజామంటలు రిపోర్టర్,
జనగామజి

## వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు, ఆస్పత్రి లో పండ్ల పంపిణి

**జగిత్యాల జూలై 08 (ప్రజామంటలు):** దివంగత మహానేత ఉమ్మడి రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 73 వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతులమీదుగా వేడుకలు జరిగాయి. తదనంతరం ప్రభుత్వ హాస్పిటల్ కు కాంగ్రెస్ శ్రేణులతో వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు పండ్ల పంపిణీ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... దివంగత మాజీ ముఖ్యమంత్రి మంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి మరణం ఉమ్మడి రాష్ట్రానికి తీరని లోటని, వైస్ రాజశేఖర్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్య సంభందంముతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధితో పాటు జగిత్యాల జిల్లాలో ఎక్కడ లేని విదంగా ప్రతి పల్లెను అనుసంధానం చేస్తు రహదారులు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది అని, ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ వేసిన రహదారులే తప్ప తెరాస పార్టీ ఒక్కటంటే ఒక్కటి కొత్తగా రహదారి వేయలేదని, ఆఖరుకు కాంగ్రెస్ పార్టీ వేసిన రహదారులపై రీ ప్యాచ్ వర్క్ కూడా చేయలేని దుస్థితి నెలకొంది అని, వైస్ రాజశేఖర్ రెడ్డి తో తనకు ఉన్న అనుభందంతో జగిత్యాల జిల్లాలో ఎక్కడలేని విదంగా జె ఎన్ టీ యూ కళాశాల ,పొలాస అగ్రికల్చర్ కళాశాల, వెటర్నరీ కళాశాల, నిరుద్యోగ సమస్యకు న్యాక్ ట్రేనింగ్ సెంటర్ ,మరియు ఆదిలాబాద్ జగిత్యాల మధ్య వ్యాపార నిమిత్తం కోసం కమ్మునూర్ వంతెన, ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జరిగినవి. వైస్ రాజశేఖర్ హయాంలోనే ఫీజ్ రియంబర్ మెంట్, ఆరోగ్యశ్రీ, 104, 108, మరియు ఒక్క కలం పోటుతో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇవన్నీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని. పేదల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ పతకాలను తెరాస పార్టీ నిర్వీర్యం చేయాలని చూస్తుందని అన్నారు. ఒక పక్క తెరాస పార్టీ ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తే, ఇంకో పక్క



బీజేపీ యువతపై మతోన్మాదం రెచ్చగొట్టి దేశాన్ని నిర్వీర్యం చేస్తుందని, వచ్చే ఎన్నికల్లో తెరాస, బిజెపి పార్టీలను బొందపెట్టడం ఖాయమని అన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డితో త నకు ఉన్న అనుబంధం మరువలేనిది అని, ఆయన లేని లోటు ఇప్పటికీ నన్ను కలిచివేస్తుందని ఆవేదన చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, మాజీ మున్సిపల్ చెర్మన్ గిరి నాగభూషణం, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జున్ను రాజేందర్, గాజెంగి నందయ్య, మరియు వివిధ హొదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయికల్ మండల వీరాపుర్ లో పలువురు తెరాస లో చేరిక

**రాయికల్ జూలై 08 (ప్రజామంటలు):** రాయికల్ మండల వీరాపుర్ గ్రామానికి చెందిన ఇంద్రాల నిశంత్ అధ్వర్యంలో 30 మంది యువకులు బిజెపి పార్టీ నుండి టిఆర్ఎస్ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ఆకర్షితులై పార్టీ లో చేరారని, పల్లె ప్రగతి ద్వారా పల్లెల రూపు రేఖలు మారాయని, వ్యవసాయం ద్వారా రైతులు ఆర్థిక బలోపేతం



కావాలని ముఖ్యమంత్రి రైతు రాజు ను చేయాలని కృషి చేస్తున్నారని, సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు యువత తిప్పి కొట్టాలని, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ ని బలోపేతం చేయాలని అన్నారు. సంపద పెంచి పేదలకు పంచడం లక్ష్యం గా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని... దళితుల ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలని దళిత బందు లాంటి గొప్ప పథకం అమలు చేస్తున్నారని,ఎలాంటి బ్యాంక్ పూచి లేకుండా 10 లక్షలు అందిస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమే నని అన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ కుల రహిత సమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు అని అన్నారు.అన్ని వర్గాల అభ్యున్నతికి కుల వృత్తుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని రాబోయే రోజుల్లో అన్ని వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషి చేస్తారు అని, అసత్య ఆరోపణలు నమ్మవద్దని గతానికి, ఇప్పటికీ అభివృద్ధి, సంక్షేమం పోల్చుకుని గుండె మీద చెయ్యి వేసి చెప్పాలని, ప్రజలు గమనించాలని కోరారు. ప్రతి కార్యకర్త కు అండగా ఉంటామని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం వీరా పూర్ గ్రామానికి చెందిన నల్ల వినోద్ కు దళిత బందు పథకం ద్వారా మంజూరు మారుతి కార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. తాల్ల గంగుకు సీఎం సహాయ నిది ద్వారా మంజూరు అయిన 1 లక్ష రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, జిల్లా ఎంపిటిసిల పోరం అధ్యక్షులు దొంతి నాగరాజు,సర్పంచ్ నీలి చిన్న మల్లయ్య, ఉప సర్పంచ్ మహబూబ్,మండల పార్టీ ఉపధ్యక్షుడు కిషన్ రావు, పాక్స్ వైస్ చైర్మన్ స్వామి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి ముత్యాలు, నాయకులు మైనార్టీ సెల్ల్ ఇబ్రహీం, గ్రామ ప్రధాన కార్యదర్శి నీలి మహిపాల్, బురుగుల రాజేందర్, సురేందర్ నాయక్, వినోద్, లచ్చన్న, జై భీమ్ యూత్ సభ్యులు ఉన్నారు.

## అర్హుల అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**జనగామ జూలై 08 (ప్రజామంటలు):** ప్రజల సమస్యలు ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోవడం



శోచనీయమని బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి జేరిపోతుల కుమార్ అన్నారు. శుక్రవారం జనగామలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం 2022- 24 వ సంవత్సరానికి అర్హులైన విలేకరులు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలుపగా వర్కింగ్ జర్నలిస్ట్ లు అందరూ అప్లై చేసుకున్నారని, కానీ అక్రిడేషన్ కమిటీల సరైన నిర్ణయం లేక క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న విలేకరులను పూర్తిస్థాయిలో గుర్తించక అక్రిడేషన్ కార్డులు రాకుండా చేయడం వల్ల అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ డీపీఆర్వో స్పందించి అర్హులైన జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ఇవ్వకుంటే ఉద్యమం చేస్తామని అన్నారు. బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి జేరిపోతుల కుమార్ అన్నారు.

## హైమస్ లైట్ ఏర్పాటు చేయాలనీ వినతిపత్రం

**కొడిమ్యాల జూలై 08 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం లోని దబ్బుతిమయ్యపల్లి గ్రామంలోనీ ఐదు ఆరవ వార్డులోని రహదారి



కూడలి వద్ద హైమస్ లైట్ ఏర్పాటు చేయాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు గారికి వినతిపత్రం అందించారు మరియు గ్రామానికి చెందిన తెరాస నాయకులు లైశెట్టి సత్తయ్య కుమారుడు అజయ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగం లో నాలుగు వందల యాభై ఒకటి మార్కులు సాధించిచగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్,వార్డు సభ్యులు శ్రీరాముల అనిల్, తెరాస గ్రామశాఖ అధ్యక్షులు నేరెళ్ల తిరుపతి రెడ్డి, చింత శ్రీధర్, నరెడ్ల గౌతమ్ రెడ్డి,వేణురావు,కుంటూరి మహేష్ అసరి అనిల్, గోలి ఐలయ్య, గాజుల అంజయ్య, బోలుమల్ల గంగరాజాం ఆకునూరి మల్లయ్య విక్రమ్, అరవింద్, కట్టశ్రీను, పిడుగు మహిపాల్ రెడ్డి, చిట్యాల ప్రభాకర్, సుమన్, ఆరె సురేష్, ఉపేందర్, మహేష్, వరుణ్, తరుణ్, విజయ్, వినయ్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంచనపల్లి లో వైఎస్సార్ 73 వ జయంతి

**రఘునాథపల్లి జూలై 08 (ప్రజామంటలు):** రఘునాథపల్లి మండలం



కంచనపల్లి గ్రామంలో వైఎస్సార్ 73 వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోనే సామాజి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్సార్ చేసిన పథకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్, కడారి నాగేశ్వరరావు, పెర్ని రవి, హర్య నాయక్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లురి పృధ్వీరాజ్, మండల ఎస్.సి. సెల్ ప్రెసిడెంట్ కడారి నగేష్, మాజీ సర్పంచ్ లోనే రవి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లాల పురుషోత్తం, కలిపాక మల్లేశం, కార్యదర్శి పర్ష సిదేష్, కడుదుల రాజు, వంగ ఏళ్లగౌడ్, కౌడగని మహేశ్, వంగ రవి, కౌడగని దశరథ, గోళ్లురి నిరంజన్, కేమిడి వీరాస్వామి, సందీప్ భాలరం, కలిపాక శ్రీను, పసుల సాగర్, మైసరావు, పౌడల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో జూలై 12న బీసీ సాధన సమితి జిల్లా ప్రథమ మహాసభ

**జనగామ జూలై 08 (ప్రజామంటలు):** ఈనెల 12న జనగామలో జరుగుతున్న బీసీ సాధన సమితి జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని సాధన సమితి జిల్లా కన్వీనర్ మంగళంపల్లి జనార్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం జనగామలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగం ప్రకారం దేశంలోని



ప్రజలందరికి అసమానతలు లేని సమానత్వాన్ని సమాన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు బీసీ కులాలకు బీసీ సామాజిక వర్గానికి నేటికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా బీసీ లకు ఏ స్థాయిలో గుర్తించకుండా అణగతొక్కుతున్నారని జనార్దన్ విమర్శించారు. ఇప్పటికైనా బీసీ సామాజిక వర్గాలు ఏకమై ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చ హక్కులు సాధించుకోవాలని, ఈ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ చేపట్టడానికి మీ అభిప్రాయాలను తెలియజేయాలని, మహాసభ లకు అధిక సంఖ్యలో బిసిలు పాల్గొనాలని జనార్థన్ కోరారు.

# రూపాయి పతనంతో భారంగా మారిన ఉన్నతవిద్య !

చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండలు గా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేవాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా..దాని వడ్డీ తడిసిని మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం పెరుగుతోంది. దీంతో అతను సంపాదన ఇది చెల్లించడానికే సరిపోతుంది. మరోవైపు పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తైఓంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఈ పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించేలా పథకాలు రూపొందాలి. మరోవైపు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడంతో పాటు, ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరిగాయి. బంగారం ధరలు మరింతగా పెరుగుతున్నాయి. వైద్య సేవలు విపరీతంగా పెరిగాయి. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకులు బుగ్గి అవుతున్నాయి. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. దేశాన్ని 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తానని ప్రధాని మోడీ ప్రకటించారు.. కానీ దేశం ఇంకా మూడు ట్రిలియన్ డాలర్ల మార్కే దాటలేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు.ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేవీ విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాలనుకునే వారికి డాలర్ మారకం 80 రూపాయలకు చేరడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాదిమంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. దీనికితోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా వెళ్లాలనుకున్న వారఇక్ఇ అదికూడా భారంగా మారింది. అసమర్థ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా మారుతోంది. ధరలు కొండెక్కాయి. టోకు ద్రవ్యోల్బణం మూడు దశాబ్దాల గరిష్ఠానికి చేరింది. వృద్ధి సంగతి అటుంచితే, అన్ని లోట్లు పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు పూడ్చలేనంతగా పెరిగిపోయింది. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగిపోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. రూపాయి మారకం అమెరాకి డాలర్‌తో పోలిస్తే 80 కి చేరుకుంది. వీటికితోడు హఠాత్తుగా చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు.



బంగారంపై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు.
ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలుతుందని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ రాజన్ కూడా హెచ్చరించారు. ఈ ఆరు నెలల్లో రూపాయి 6 శాతం క్షీణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో 40–50 బిలియన్ డాలర్లు కేవలం రూపాయిని ఆపడా నికే ఖర్చు చేయాల్సి ఉంటుందని ఒక అంతర్జాతీయ సంస్థ అంచనా వేసింది. డాలర్ విలువ ప్రధానంగా విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసించా లనుకునే వారికిగుదిబండగా మారింది. రికార్డుస్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యథేచ్ఛ గా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు 590 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దీనికితోడు ష్యా–ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్లో అనేక వస్తువుల ధరలు పెరిగిపోయాయి. ముడి చమురు నిల్వలు, బొగ్గు నిల్వలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ముందుచూపు లేకుండా వ్యవహరించడంతో దిగుమతుల బిల్లు భారీగా పెరిగింది. దీంతో ఈ ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో వాణిజ్యలోటు ఎన్నడూ లేనంతగా 70.25 బిలియన్ డాలర్లకు చేరినట్టు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నం టడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో విదేశీ చదువుకు వెళ్లే విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని పథకాలు రచించాలి. ఇక్కడ ఎలాగూ ఉద్యోగాలు, ఉపాధి దక్కడం లేదు..కనీసం విదేశాలకు వెళ్లే వారికి అయినా తోడ్పడితే అది దేశానికి మంచిది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

## అప్పనపల్లి ఆనంద

నా పేరు లహరిక. మాది విఠలాపూర్. సెలవులలో నేను మా అన్నయ్య ఇద్దరం కలసి మా అమ్మమ్మ వాళ్ళ ఊరు అప్పనపల్లి కి వెళ్ళాము. చాలా ఆనందంగా రోజులు గడుస్తున్నాయి. అమ్మమ్మ రోజు రకరకాల వంటకాలు వండి పెడుతుంది. మా తాతయ్య పొలం దగ్గర ఉన్న రకరకాల పండ్లు తీసుకొస్తున్నాడు. ఒకరోజు పక్క ఊరిలో జాతర జరుగుతూ ఉంటే మా అన్నయ్య, నేను ఇద్దరం కలిసి వెళ్ళాము. దేవుని దర్శనం చేసుకుని జాతర మొత్తం తిరుగుతున్నాం. రకరకాల తినుబండారాలు , బొమ్మలు ,అన్ని నచ్చాయి. చాలా చాలా ఆనందంగా అనిపించింది.

జాతర మొత్తం తిరుగుతున్నాం. అన్నీ తినుబండారాలు కొనుక్కుని, బొమ్మలు కొనుక్కున్నాం. మా అన్నయ కు జాయింట్ వీల్ కూడా నచ్చింది. అందులో ఎక్కి ఆనందించడానికి అక్కడికి చేరుకున్నాం. దగ్గరే ఐస్ క్రీమ్ పార్లర్ ఉండడంతో ఐస్ క్రీమ్ దగ్గరకు వెళ్ళాము. ఇంతలో ఒక చిన్న పాప ఐస్ క్రీమ్ దగ్గరకు వచ్చి ఎంత అని అడిగింది. అతడు 30 రూపాయలు అని చెప్పగానే వెనుతిరిగి వెళ్ళిపోయింది. గమనించిన మా అన్నయ్య ఆ అమ్మాయిని పిలిచాడు. రాలేదు. రెండు మూడు సార్లు పిలువగా దగ్గరకు వచ్చింది. మాట్లాడడానికి మొహమాటపడుతుంది.

మెల్లగా మా అన్నయ్య విషయం తెలుసుకున్నాడు. అమ్మాయి దగ్గర పది రూపాయలు ఉన్నాయి. ఐస్ క్రీం కొనుక్కో వాలి అనుకుంది. కానీ 30 రూపాయలు అనగానే వెల్లిపోయింది. బాధతో మా అన్నయ్య కళ్ళలో నీళ్ళు తిరిగాయి. వెంటనే తేరుకుని మూడు ఐస్క్రీమ్ లు తీసుకున్నాడు. ఆ అమ్మాయికి ఒకటి రెండు మాకిద్దరికీ. అమ్మాయి ముఖం ఆనందంతో వెలిగిపోయింది. ఇప్పుడు నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అమ్మాయితో ఒక ఫోటో దిగాం.




మా దగ్గర జాయింట్ వీల్ ఎక్కడానికి డబ్బులు అయిపోయాయి. కానీ జాయింట్ వీల్ ఎక్కిన దానికంటే కంటే కొన్ని వందల రెట్ల ఆనందం లభించింది. నోట మాటలు రాలేదు. ఆనందంతో మా అన్నయ్య ను గట్టిగా పట్టుకున్నాను. మనస్సు గాల్లో తేలినట్లు అనిపించింది. ఇంటికి వెళ్ళిన తర్వాత మా అమ్మమ్మ కు చెప్తే మా అమ్మమ్మ కూడా గట్టిగా మా అన్నయ్యను, నన్ను పట్టుకుంది. ఇప్పుడు తన కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

ఆ రోజు మా అన్నయ్యను చూసి నేర్చుకున్నాను. సహాయం చేయడంలోనే ఎక్కువ ఆనందం ఉంటుందని ,అప్పటి నుండి వీలైనప్పుడల్లా అందరికీ నా వల్ల అయ్యే చిన్న చిన్న సహాయం చేస్తున్నాను. ఈ ఘటన బహుశా నా జీవితంలో మర్చిపోలేను. అమ్మాయి పేరు కీర్తన. ఆ పేరు కూడా మర్చిపోలేను.

– యం. లహరిక,10వ తరగతి
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
చిన్నకోడూర్, సిద్దిపేట జిల్లా

# క్యారక్టర్ యాక్టర్ గుమ్మడి

### జూలై 9...గుమ్మడి వెంకటశ్వరరావు జయంతి

తెలుగు సినిమా ప్రేక్షకులకు సుపరిచితమైన నటుడు గుమ్మడి. ఎన్టీఆర్ ఏఎన్నార్ ఎస్వీ రంగారావు, చిత్తూరు నాగయ్య లాంటి నాటి అగ్ర శ్రేణి నటులతో నటించి ప్రత్యేక గుర్తింపు పొందిన గుమ్మడి వేంకటేశ్వర రావు తెలుగు సినిమా చరిత్రలో ప్రత్యేక పేజీలు కలిగి ఉన్నారు. ప్రత్యేక పంచె కట్టు ఉత్తరీయం, సాంప్రదాయ దుస్తులతో అచ్చ తెలుగు వారిగా చిరస్థాయిగా నిలిచి పోయారు. ప్రశాంత వదనంతో, చెరగని చిరునవ్వుతో, తెలుగు దనానికి నిలువెత్తు చిరునామాగా కనిపించే మహామనిషి, శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు. అయిదు దశాబ్దాల పాటు తెలుగు చలన చిత్ర రంగంలో విభిన్న పాత్రలను పోషించి, తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచేత 'రఘుపతి వెంకయ్య' అవార్డును స్వీకరించారు. దాదాపుగా 500 లకు పైగా సినిమాలలో నటించారు.

తండ్రిగా, అన్నగా, మామగా, జమీందారుగా, పోలీసు అధికారిగా, ప్రతి నాయకునిగా, సాంఘిక పాత్రలు, జాన పదాలలో రాజుగా, మంత్రిగా, రాజ గురువుగా విభిన్నపాత్రలు, పౌరాణికాలలో బలరామునిగా కర్ణుడిగా, దుర్యోధనునిగా, నటించి నాటి మేటి నటులు శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీ నాగేశ్వరరావు, శ్రీ ఎస్, వి రంగారావు గార్లతో సమ ఉజ్జీగా ఉత్తమమైన నటన ప్రదర్శించి "శభాష్ " అనిపించుకున్న నటుడు శ్రీ గుమ్మడి. తెలుగు సినిమా రంగంలో అతి చిన్న వయసులో అతి పెద్ద పాత్రలు ధరించి అలవోకగా ప్రేక్షకులను మెప్పించిన మహా నటులు గుమ్మడి జులై 9 1927 న గుంటూరు జిల్లా తెనాలికి దగ్గరలోని "రావికంపాడు" గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో తల్లిదండ్రులకు మొదటి సంతానంగా జన్మించారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న రోజులలోనే, ఉపాధ్యాయుని ఆదేశంతో పేదరైతు అనే నాటకంలో వయోవృద్ధుడైన రైతు పాత్రను పోషించారు. అదృష్ట దీపుడు (1950) ద్వారా సినీ జీవితం ప్రారంభించారు. దానిలో గుమ్మడిగారి పాత్ర ముక్కామలకు అసిస్టెంట్. రెండవ సినిమా, నవ్వితే నవరత్నాలు. మూడవ సినిమా పేరంటాలు, నాలుగవ సినిమా ప్రతిజ్ఞ. వీటన్నిటిలో చిన్న చిన్న పాత్రలు మాత్రమే లభించాయి. తర్వాత తోడుదొంగలు' (1954 ), 'మహా మంత్రి తిమ్మరుసు' (1962) సినిమాలు గుమ్మడికి నటుడిగా మంచి పేరు తెచ్చిపెట్టాయి. 'తోడుదొంగలు' కు రాష్ట్రపతి బహుమతి రాగా, 'మహామంత్రి తిమ్మరుసు'



లో ఆయన నటనకు జాతీయ స్థాయిలో ఉత్తమ సహాయ నటుడిగా బహుమతి వచ్చింది. 'మాయా బజార్' (1957), మాయింటి మహాలక్ష్మి (1959), కులదైవం (1960), కుల గోత్రాలు (1962), జ్యోతి(1977), నెలవంక (1981), మరో మలుపు (1982), ఏకలవ్య (1982), ఈ చరిత్ర ఏ సిరాతో(1982), గాజు బొమ్మలు (1983), పెళ్ళి పుస్తకం (1991) మంచి పేరు తెచ్చాయి.

సినీరంగంలో మృదుభాషిగా, సహృదయుడుగా పేరు తెచ్చుకున్న గుమ్మడి పుస్తక ప్రేమికుడు. సమయము దొరికినప్పుడు మంచి పుస్తకాలను చదివే రసజ్ఞుడు. గుమ్మడి అభిరుచిని గమనించి, అయన రస హృదయానికి స్పందించి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, ప్రఖ్యాత కవి, సి. నారాయణ రెడ్డి ఒక కావ్యమును అంకిత మివ్వడం సామాన్య విషయం కాదు. గుమ్మడి వంటి మహానటుని 50 సంవత్సరాల సుదీర్ఘ నటనా రంగంలో సాధించిన ఘనతకు గుర్తింపుగా, తిమ్మరుసు పాత్రకు పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం వారు "కళాప్రపూర్ణ బిరుదుతోను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు "రఘుపతి వెంకయ్య" అవార్డు తోను సత్కరించారు. ఆయన 3 సార్లు నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ మెంబర్ గాను, 2 సార్లు నంది అవార్డ్స్ కమిటి సభ్యులుగాను నియమించ బడటం మరియే నటుడికి దక్కని గౌరవం దక్కించుకున్న వ్యక్తి.

ఎందరో నటులను ప్రోత్సహించారు. కొన్ని చిత్రాలలో నటించినా, నిర్మాతల నుండి పారితోషికాలు తీసుకోలేదని చెపుతారు. అజాత శతృవు, స్నేహ పిపాసి, పుస్తక పఠనాభి లాషి, మానవత్వం పరిమళించే మూర్తి, ప్రతిభ ఎవరిలో ఉన్నా, గుర్తించి ప్రోత్సహించిన మహా నటుడు శ్రీ గుమ్మడి 26 జనవరి 2010 న కన్ను మూశారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# డిగ్రీల కోసం వెంపర్లాడే విద్యావిధానం మారాలి

### భారతీయ సనాతన విద్యావిధానంపై అధ్యయనం జరగాలి
### మెకాలే చదువులకు చాప చుడితేనే మేలు

వారణాసి,జూలై8 : దేశ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్త విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణుండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన



గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. ఇదే విషయాన్ఇన ప్రధాని వారణాసి వేదికగా జరుగుతున్న సదస్సులో ప్రస్తావించడం ముదవాహం. అయితే దీనిని మార్చే ప్రక్రియను వేగం చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) అమలుకు సంబంధించి వారణాసిలో నిర్వహించిన ఒక సదస్సును ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాలని మోడీ అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుస్తోందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదుగుతుందన్న విశ్వాసం తనకుందని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి), బెనారస్ హిందూ యూనివర్సిటీతో కలిసి కేంద్ర విద్యాశాఖ మూడు రోజుల పాటు ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఎన్ఇపి–2020 అమలుకు సంబంధించి కార్యచరణ సిద్ధం చేసేందుకు ఉద్దేశించిన ఈ సదస్సుకు ప్రభుత్వ, ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు చెందిన వైస్ ఛాన్సలర్లు, డైరెక్టర్లుతో సహా 300 మంది పైగా విద్యావేత్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ గవర్నరు ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా పాల్గన్నారు. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు అక్షరసత్యాలు. డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాల్సి. అప్పుడే మనక్ష్యం నెరవేరగలదు.

# పంచాయితీరాజ్, అటవీ శాఖల మధ్య వార్

### పరస్పర కేసులపై ప్రజల్లో తీవ్ర చర్చ
### ఇరు శాఖలను కట్టడి చేయడంలో మంత్రి విఫలం

నిర్మల్,జూలై8 : పంచాయితీరాజ్, అటవీ శాఖల మధ్య వార్ ఇప్పట్లో సద్దుమణిగే సూచనలు కానరావడం లేదు. ఇరు శాఖల అధికారుల పట్టుదలకు పోయి పరస్పరం కేసులు నమోదు చేసుకోవడంతో ఈ సమస్య ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేగగాకుండా జిల్లాకు చెందిన మంత్రి కేవలం ఉత్సవ విగ్రహంగా ఉంటున్నారన్న ప్రచారం ఉంది. మొన్నీమధ్య బాసర ట్రిపుల్ ఐటిలో జరిగిన ఆందోళన సందర్బంలోనూ మంత్రి చొరవ తీసుకున్న దాఖలాలు కానరాలేదు.

ఇప్పుడు సొంత జిల్లాలో రెండు శాఖల పంచాయితీని బజారుకెక్కకుండా ఆపలేకపోయారు. తాజాగా పంచాయితీ అధికారుల చర్యకు అటవీశాఖ ప్రతీకార చర్యకు దిగింది. తమ కార్యాలయానికి తాళం వేసి,కేసు పెట్టినందుకు ప్రతిగా ఇప్పుడు పంచాయితీ అధికారులపై అటవీశాక కేసు నమోదు చేసింది. కవ్వాల్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా పరిధిలోని దస్తూరాబాద్ మండలం బుట్టాపూర్ గ్రామంలో ఎటువంటి అనుమతి లేకుండా అటవీశాఖ భూభాగంలో పంచాయతీరాజ్‌శాఖ అధికారులు క్రీడా ప్రాంగణాన్ని నిర్మించారని ఖానాపూర్ ఎఫ్‌డీవో కోటేశ్వరరావు అన్నారు. తమ భూ భాగంలో అనుమతులు లేకుండా క్రీడాప్రాంగణం నిర్మాణానికి బాధ్యులైన బుట్టాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిపై దస్తూరాబాద్ మండల ఎంపీవో, ఎంపీడీవోలపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ అంశంపై ఇదివరకే దస్తూరాబాద్ మండల ఎంపీడీవో గతంలో తమను సంప్రదిస్తే సంబంధిత స్థలంలో క్రీడాప్రాంగణం నిర్మాణానికి అనుమతించలేదన్నారు. అయినప్పటికీ అటవీశాఖ నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండా సంబంధిత అధికారులు బుట్టాపూర్ శివారు ప్రాంతంలోని కోర్ ఏరియాలో క్రీడాప్రాంగణాన్ని నిర్మించడం సరికాదన్నారు. ఈ అంశంపై గత నెల 30వ తేదీన తాము దస్తూరాబాద్ మండల ఎంపీడీవోకు నోటీసులు జారీ చేశామన్నారు. ఆ నోటీసులలో ఏడు రోజుల వరకు సమయం కూడా ఇచ్చామన్నారు. అయినా సమాధానం రాకపోవడంతో కేసు నమోదు చేశామన్నారు. ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులు అటవీశాఖ చట్టాలపై అవగాహన లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఇబ్బందుల పాలవ్వక తప్పదన్నారు. అటవీశాఖ భూ భాగంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్న ముందస్తుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సంబంధిత పనుల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ పనుల నిర్వహణకు అనుమతి వస్తుందో లేదో చెబుతామన్నారు. అటవీశాఖ ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి విధులు నిర్వహిస్తున్నామన్నారు. అటవీశాఖ అనుమతి కోరిన తర్వాత ఇప్పటి వరకు 70 చోట్ల శ్మశాన వాటికలకు, 100 పల్లె ప్రకృతి వనాలకు తాను అనుమతించినట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు ఈ రెండు శాఖల మధ్య సమన్వయ లోపం ప్రజల్లో చర్చగా మారింది.

## సంతోషమే మనిషికి బలం ( ఆధ్యాత్మిక చింతన )

అమరావతి,జూలై8 : సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు సంబంధం లేదు. అదొక మధురానుభూతి.

# అమర్‌నాథ్‌లో పెనువిషాదం

మొదటిపేజీ తరువాయి..

నైనిటాల్ జిల్లాలోని రామ్‌నగర్ ప్రాంతం వద్ద కారు అదుపు తప్పి ధేలా నదిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో 9 మంది మృతి చెందారు. ఇద్దరు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను రామ్‌నగర్‌లోని ఆసుపత్రికి చేర్చి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన



స్థలానికి చేరుకున్నారు. ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది కూడా చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. ప్రమాద సమయంలో కారులో 11 మంది ప్రయాణిస్తుండగా వారిలో ఓ బాలిక కూడా ఉంది. బాధితులంతా పంజాబ్‌కు చెందిన వారుగా పోలీసులు తెలిపారు. కాగా గత కొన్ని రోజులుగా ఉత్తరాఖండ్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ధేలా నది ఉప్పొంగుతోంది. శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ నీటి ప్రవాహం కారణంగా ఈ ఘటన చోటుచేసుకుందని కుమావోన్ రేంజ్ డీఐజీ ఆనంద్ భరన్ తెలిపారు. ఎర్టిగా కారు శుక్రవారం ఉదయం 5 గంటలకు కార్బెట్ వైపు వెళుతోంది. వేగంగా వెళ్తున్న కారును ఆపేందుకు ప్రయత్నించినా ఆగలేదు. ధేలా గ్రామంలోని నది వంతెనపై వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కారు నీటిలో కొట్టుకుపోయిందని తెలిపారు. ఇదిలా ఉండగా నదిపై వంతెన నిర్మాణం లేకపోవడంతో గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగాయని స్థానికులు చెబుతున్నారు. ముంబైని భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాగల 24 గంటల పాటు ముంబైకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. జులై 8 మధ్యాహ్నం1 గంట నుంచి..జులై 9 మధ్యాహ్నం 1 వరకు రెడ్ అలర్ట్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ముంబైతో పాటు మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రాగల 48 గంటల్లో అతి భారీ వర్షాలు పడతాయని వెల్లడించింది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. భారీ వర్షాల నేపథ్యంలో ముంబై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మహారాష్ట్రతో పాటు ఒడిశా, ఛత్తీస్ గడ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, పుదుచ్చేరిలో మాహె నగరం, కోస్తా ఆంధ్రా, యానాం, తెలంగాణ, కర్ణాటకతో రాగల ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని ఐఎండి వెల్లడించింది. ముంబై, థానేతో పాటు మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇప్పటికే ముంబై వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ మేరకు జులై 10 వరకు ఆరెంజ్ అలర్ట్ కూడా జారీ చేసింది.

## గ్యాస్ ధరలపై రెండోరోజూ
# టీఆర్ఎస్ ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

జనం కన్నెర్ర జేస్తున్నారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా ఉద్యమిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా టీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన నిరసన కార్యక్రమాల్లో ప్రజలు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. పెంచిన వంట గ్యాస్ ధర తగ్గించాలనే డిమాండ్ తో రెండోరోజు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఆందోళనలు చేట్టారు. కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలిపారు. జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించకుంటే బీజేపీకి బుద్ధి చెబుతామన్నారు. ధరలు తగ్గించే వరకు ఉద్యమిస్తాని నినదించారు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా వంట గ్యాస్ ధరలు మన దేశంలోనే ఆకాశాన్నంటాయని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. వంట గ్యాస్ ధరలు తగ్గించకపోతే మరో పోరాటం తప్పదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ఎనిమిదేండ్లలో వంట గ్యాస్ ధరలు నాలుగు రెట్లు పెంచి పేదల నడ్డి విరిచారని మండిపడ్డారు. వంట గ్యాస్ ధరల పెంపునకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలని.. టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మహబూబ్ నగర్ తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ ఎనిమిదేండ్లలో గ్యాస్ ధరలు దాదాపు నాలుగు రెట్లు పెంచారని తెలిపారు. 2014లో రూ.450 ఉండగా ఇప్పుడు రూ. 1100 కు పైగా దాటిందని గుర్తు చేశారు. సబ్సిడీగా ఇస్తున్న రూ.240ను కూడా దశలవారీగా ఎత్తేసి పేదలపై ఊహించని భారం మోపారని మంత్రి మండిపడ్డారు. కూలీలు, చిరుద్యోగులు తాము సంపాదించిన దాంట్లో కనీసం 10 శాతానికి పైగా వంట గ్యాస్, పెట్రోల్‌కే ఖర్చు చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. కేంద్రం ప్రజా వ్యతిరేక పాలనపై



రాష్ట్రాలు ప్రశ్నిస్తే, బెదిరింపులకు పాల్పడుతూ ఈడీ ద్వారా వేధింపులకు గురి చేస్తూ నోరెత్తకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు.
ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు కొరమోని నరసింహులు, బస్వరాజు గౌడ్ లక్ష్మి, మూడా చైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, డిసిసిబి వైస్ చైర్మన్, కొరమోని వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మత్స్య సహకార సంఘం చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేలిష్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, జేపీఎన్సీ చైర్మన్ రవికుమార్, పార్టీ నాయకులు వినోద్, శివరాజు తదితరులతో పెద్ద ఎత్తున మహిళలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోడుభూముల పోరాటం తీవ్రం

హైదరాబాద్,జూలై 8: రాష్ట్రంలో పోడు రైతుల గోస కొనసాగుతోంది. పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలిస్తామన్న సర్కార్ పట్టించుకోకపోవడంతో.. ఆదివాసీలు, ఫారెస్ట్ ఆఫీసర్ల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. మంచిర్యాల జిల్లాదండేపల్లి మండలం కోయపోషగూడెంలో ఏకంగా 12మంది మహిళలను గత నెలలో ఫారెస్ట్ అదికారులు జైలుకు పంపారు. మరోసారి కోయపోష గూడెంలో ఉద్రిక్తత ఏర్పడింది. పోడుభూముల్లో ఆదివాసీసులు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగించారు. గిరిజనులు అధికారుల కాళ్లపై పడి వేడుకున్నా పట్టించుకోకుండా గుడిసెలను బలవంతంగా పీకేశారు. దీంతో అధికారులు-గిరిజనులకు మధ్య గొడవ జరిగింది. తమ భూముల్లోనే గుడిసెలు వేసుకున్నా బలవంతంగా తొలగించారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లాలోని కోయపోశగూడెంలో శుక్రవరాం కూడా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోడు భూముల స్వాధీనానికి అధికారులు యత్నించారు. దీంతో పోలీసుల, అటవీశాఖ సిబ్బందిపై ఆదివాసీలు తిరగబడ్డారు. అధికారులపై ఆందోళనకారులు కారం చల్లి, రాళ్లు విసిరారు. వెంటనే ఆందోళనకారులను అరెస్ట్ చేసిన పోలీసులు దండేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరోవైపు ఐటీడీఏ పీవో వరుణ్ రెడ్డి తాళ్ళపేటకు చేరుకున్నారు. కాగా... అధికారుల తీరుపై ఆదివాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలను నెట్టేసి.. తానే చొక్కా చింపుకుని గిరిజనులపై ఫారెస్ట్ ఆఫీసర్ ఫిర్యాదు చేసారు. ఇకపోతే ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ఎల్లన్ననగర్ లో పోడు రైతులు, బీట్ అధికారి చందర్ రావుకు మధ్య గొడవ జరిగింది. పోడు భూముల్లో సాగు చేయొద్దంటూ పోడు రైతుల్ని అడ్డుకున్నారు బీట్ ఆఫీసర్. దీంతో మహిళలకు, ఆఫీసర్ కు మధ్య గొడవ జరిగింది. అయితే మహిళలను కూడా అధికారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అడ్డుకుంటున్న మహిళలను నెట్టివేసి.... తానే చొక్కా చించుకుని గిరిజనులపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఫారెస్ట్ ఆఫీసర్ చందర్ రావు.
పట్టాభూములను ఇవ్వాలంటూ జోరువానలోను భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెంలో గిరిజనులు దీక్ష కొనసాగిస్తున్నారు. చీకటిలో, టెంట్లపై నుంచి చినుకులు పడ్తున్నా లెక్క చేయకుండా దీక్షా చేశారు. భూములు ఇచ్చేంత వరకు దీక్ష విరమించేది లేదంటున్నారు. రామన్నగూడెం లోని సర్వే నంబర్ 30, 36, 39లలో తమ భూములు ఉన్నాయంటున్నారు గిరిజనులు. పట్టాలున్నా అధికారులు భూమి గుంజుకున్నారని చెబెతున్నారు. భూములు అప్పగించాలంటూ కొన్ని రోజులుగా పోరాటం చేస్తుంటే..భూములపై జాయింట్ సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించార న్నారు. అధికారులు మాత్రం సర్వే చేయకుండా తమకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు గిరిజనులు. ఫారెస్ట్ టేకు ఎ÷-లాంటేషన్ లో టెంట్ వేసి నిరవధిక నిరాహార దీక్షకు కూర్చున్నారు. రాత్రి వర్షం పడ్తున్నా గిరిజనులు దీక్ష కొనసాగించారు. నల్గొండ జిల్లా సాగర్ నియోజకవర్గం సుంకిశాల తండాలో పోడు భూముల్లో మొక్కలు నాటారు ఫారెస్ట్ అధికారులు. 50ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిలో మొక్కలను నాటొద్దంటూ గిరిజనులు అడ్డుకున్నారు. ఫారెస్ట్ అధికారిపై కాళ్లపై పడి మరీ తమ భూమిలో మొక్కలు నాటొద్దని ఓ గిరిజన మహిళ వేడుకున్నారు. ఏళ్ల నుండి సాగు చేసుకుంటుంటే.. పార్కు పేరుతో లాక్కున్నారని మండిపడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో దాదాపు 40ఎకరాల పోడు భూములను స్వాధీనం చేసుకున్నారు ఫారెస్ట్ అధికారులు. చూట్టు ట్రెంచ్ నిర్మించి భూముల్లో మొక్కలు నాటడంతో అడ్డుకున్నారు పోడు రైతులు. 50 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటుంటే ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు పార్కుల పేరుతో లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎస్టీపీ ప్లాంట్లు

## రూ. 134.46 కోట్లతో ప్రభుత్వం ఏర్పాట్లు

హైదరాబాద్,జూలై8: తొలిసారిగా రాష్ట్రవ్యాప్తంగా 20 ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రుల్లో మురుగుజల శుద్ధి ప్లాంట్లను (ఎస్టీపీ) ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పర్యావరణ, ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఆస్పత్రుల నుంచి వెలువడే వ్యర్థ జలాలను శుద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నది. ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు చొరవతో తొలివిడుతగా రాష్ట్రవ్యాప్తంగా 20 ప్రధాన ఆసుపత్రుల్లో ఎస్టీపీలు నిర్మించనున్నారు. ఇందుకు ప్రభుత్వం రూ.134.46 కోట్లు ఖర్చు చేయనున్నది.
ఇందులో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాటా రూ.52.59 కోట్లు. ఈ ఎస్టీపీలను ప్రభుత్వం అత్యాధునిక హైబ్రిడ్ యాన్యువిటీ మోడల్ (హెచ్ఏఎం)లో నిర్మిస్తున్నది.
మరో నెల రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. అనంతరం నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. నిర్మాణ సంస్థలే పదేండ్ల పాటు ప్లాంట్లను నిర్వహించనున్నాయి. హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, టిమ్స్, నీలోఫర్ ఆస్పత్రులతో పాటు మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సూర్యపేట, నల్గొండ, ఆదిలాబాద్ రిమ్స్, సంగారెడ్డి, వనపర్తి, మంచిర్యాల, మహబూబాబాద్, జగిత్యాల, రామగుండం, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, సిద్దిపేట మెడికల్ కాలేజి, ఖమ్మం, కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో మురుగు నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఆస్పత్రుల నుంచి వివిధ రూపాల్లో విడుదలయ్యే వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండా బయటకు విడుదల చేయడం వల్ల నీటి కాలుష్యం జరుగుతుంది. ఆపరేషన్ థియేటర్, ల్యాబ్స్, పేషంట్ల బెడ్ షీట్స్ ఉతికే సమయంలో, వార్డులను శుభ్రపరిచే సమయంలో వచ్చే వ్యర్థ జలాలను ముందుగా డిస్ ఇన్‌ఫెక్ట్ చేసి ఎస్‌టీపీలకు పంపుతారు. అక్కడ నీటిని శుద్ధి చేసి, పునర్వినియోగించుకునే విధంగా లేదా బయటికి వదులుతారు. ఇలా చేయడం వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా ఉంటాయి.

# హైదరాబాద్‌లో కుండపోత

మొదటిపేజీ తరువాయి..

వానపడుతున్నది. పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బాలానగర్, జీడిమెట్ల, చింతల్, కొంపల్లి, సుచిత్ర, కుత్బుల్లాపూర్, గాజులరామారం, దుండిగల్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాల్లోనూ వర్షం కురుస్తున్నది. సికింద్రాబాద్, బోయినపల్లి, మారేడ్‌పల్లి, చిలకలగూడ, ప్యాట్నీ, ప్యారడైజ్, అల్వాల్, బేగంపేట, రాజేంద్రనగర్, కిస్మత్‌పూర్, బుద్వేల్, గండిపేట్, శంషాబాద్, గగన్‌పహాడ్ ప్రాంతాల్లోనూ వర్షం కురుస్తున్నది. కుండపోతగా కురుస్తున్న వర్షంతో రోడ్లపైకి నీరు చేరింది. రోడ్లవెంట వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, రుతుపవనాలు చురుగ్గా ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడతాయన్నారు. తెలంగాణలోని యాదాద్రి, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, సూర్యాపేట, జనగాం, నల్గొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. హైదరాబాద్‌లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఆఫీస్‌లకు, స్కూళ్లకు వెళ్లే సమయం కావడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మూడు రోజులపాటు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడనున్నట్లు హైదరాబాద్ వాతవరణశాఖ పేర్కొంది. దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తాకు ఆనుకుని వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతూ నైరుతి వైపునకు ఒంగి ఉంది. ఇంకా మహారాష్ట్ర నుంచి కేరళ వరకు తీర ద్రోణి, ఉత్తర కోస్తాలో శ్రీకాకుళం, దక్షిణ ఒడిశాపై నుంచి తూర్పు, పడమర ద్రోణి వేర్వేరుగా విస్తరించాయి. అలాగే గుజరాత్ నుంచి ఒడిశాలోని గోపాల్‌పూర్ మీదుగా బంగాళాఖాతం వరకు రుతుపవనద్రోణి కొనసాగుతుంది. వీటన్నింటి ప్రభావంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నందున గురువారం కోస్తాలో అనేకచోట్ల, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో కోస్తాలో విస్తారంగా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకు భారీ నుంచి అతి భారీవర్షాలు, పశ్చిమ గోదావరి జిల్లాలో భారీవర్షాలు కురుస్తాయని చెప్పారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలం ఉల్వనూరు లో భారీ వర్షం కురిసింది. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేకపోవడంతో వరదనీరు ఇళ్లలోకి చేరుతోంది. వరదతో పాటు విష సర్పాలు కూడా వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షానికే వరద ఇండ్లలోకి చేరుతుందని చెబుతున్నారు. రాత్రి సమయంలో వాన పడితే కంటిమీద కునుకు ఉండదని తెలిపారు. ప్రతి ఏటా వానాకాలంలో ఇదే పరిస్థితి అని...చిన్న పిల్లలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరుతున్నారు.ఈ సీజన్‌లో తొలిసారి హైదరాబాద్‌కు రెడ్ అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.. సిటీలో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.. తెలంగాణలోని 14 జిల్లాల్లో శనివారం అతి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. హైదరాబాద్‌లో వాటి ప్రభావం ఎక్కువగా ఉంటుందని.. రెడ్ అలర్ట్ ప్రకటించింది. రానున్న 3 రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఇలాగే ఉండే అవకాశం ఉందని పేర్కొంది ఐఎండీ.. ఇక, తెలంగాణకు రెడ్ అలెర్ట్‌తో పాటు గ్రీన్, ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు కూడా ప్రకటించింది ఐఎండీ.. కాగా, తీవ్రమైన లేదా ప్రమాదకరమైన వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్న సమయాల్లో కంటే దుగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఐఎండీ ఈ హెచ్చరికలు జారీ చేస్తూ ఉంటుంది . ఐఎండీ ప్రకటించే నాలుగు రంగు కోడ్‌లను పరిశీలిస్తే.. గ్రీన్ అలెర్ట్ ఇస్తే ఎటువంటి చర్య అవసరం లేదు, అదే ఎల్లో అలెర్ట్ ఇస్తే పరిస్థితి పరిశీలిస్తూ ఉండండి మరియు పరిస్థితి మారే అవకాశం ఉంది. శనివారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఆదిలాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్



మల్కాజిగిరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో భారీ వానలు పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. నల్లగొండ పట్టణంలో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో పద్మానగర్‌లోని ఓ ఇంటి గోడకూలి తల్లీకూతుళ్ళ దుర్మరణం చెందారు. తెల్లవారు జామున నిద్రిస్తున్న సమయంలో గోడకూలి బీరువా మీద పడడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు నడికుడి లక్ష్మి(42) ఆమె కూతురు కళ్యాణి (21)గా గుర్తించారు. ఇటీవలే కళ్యాణికి వివాహం జరిగింది. ఆ కుటుంబం కొన్నేళ్లుగా శ్రీకాకుళం నుంచి వలస వచ్చి రైల్వే కూలీలకు వంట చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని మృతదేహాలను మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నల్గొండలోని పానగల్ బైపాస్ వద్ద భారీగా చేరిన వరద నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అటు సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) 19.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. మరోవైపు వర్షాల నేపథ్యంలో చండూరులో ప్రైవేట్ విద్యా సంస్థలకు యాజమాన్యం సెలవు ప్రకటించింది. భారీ వర్షాల నేపథ్యంలో నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా.. అధికారులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురవనున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలపై ఎమ్మెల్యే నోముల భగత్ స్పందించారు.
÷రిళితట్టు ప్రాంతాల్లో, ముంపు ప్రాంతలలో నివసించే ప్రజలకు భారీ వర్షాల సమాచారం ఎప్పటి కప్పుడు అందజేయాలని ఆయన ఆదేశించారు. అంతేకాదు.. వర్షాల వల్ల బలహీనంగా ఉండే చెరువు కట్టలు, పాత వంతెనలు, ప్రాణ హాని కలిగించే విద్యుత్ తీగలు, స్తంభాలు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్)మండలంలో 19 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అలాగే తుంగతుర్తిలో 14 సెంటీమీటర్లు, నడిగూడెంలో 13, మద్దిరాలలో 11, నాగారంలో 9 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదు అయింది. నకిరేకల్ లో 9 సెం.మీ, నల్గొండలో 7, కేతేపల్లిలో 7, శాలిగౌరారంలో 7, తిప్పర్తిలో 6 సెంటీమీటర్ల చొప్పున వర్షం పాతం నమోదు అయింది. అలాగే యాదాద్రి జిల్లా అడ్డగుడూర్ మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతోంది. ధర్మారం చెరువు అలుగు పోస్తుండటంతో ధర్మారం - లక్ష్మిదేవి కాల్వ గ్రామాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు నిలిచిపోయాయి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతొ సూర్యాపేట పట్టణంలోని కొన్ని కాలనీలు, రోడ్లు జలమయం అయ్యాయి. మానస నగర్, స్నేహనగర్ ప్రాంతాల్లో వరదనీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు రావడంతో జనం అవస్థలు పడుతున్నారు. వాన నీరు స్వేచ్ఛగా ప్రవహించే అవకాశం లేకుండా.. నాలాలు ఆక్రమించుకొని ఇండ్లు కట్టడంతో ఈ పరిస్థితి ఏర్పడిందంటున్నారు. మున్సిపల్ కమిషనర్ కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదంటున్నారు. కేవలం ఒక్కసారి భారీ వర్షం పడితే చాలు కాలనీలు నీట మునిగే పరిస్థితి ఉందంటున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి వరద నీటిని క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రైవేటు స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. మన్యకొండ రైల్వేస్టేషన్ దగ్గర స్కూల్ బస్సు వరదల్లో చిక్కుకుపోయింది. వర్షాల కారణంగా రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర భారీగా వరద నీరు వచ్చింది. ఇది గమనించని డ్రైవర్ బస్సును ముందుకు పోనిచ్చాడు. కాగా బ్రిడ్జి మధ్యలోకి వెళ్లగానే వరద నీటిలో బస్సు నిలిచిపోయింది. దాదాపు సగం వరకు స్కూల్ బస్సు నీట మునిగింది. ఈ సమయంలో బస్సులో మొత్తం 30 మందికిపైగా విద్యార్థులు ఉన్నారు. వెంటనే స్పందించిన స్థానికులు బస్సులోని విద్యార్థులను కాపాడారు. అనంతరం బస్సును తాళ్ల సాయంతో వెనక్కి తీసుకుని వచ్చారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బస్సు రామచంద్రాపురం నుంచి సుగూర్‌గడ్డతండాకు వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో అధికారులు లక్ష్మి(మేడిగడ్డ)బ్యారేజీ 35 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజ్ ఇన్ ఎ÷-లో 92,700 క్యూసెక్కులు, ఔట్ ఎ÷-లో 92,720 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజీ పూర్తి సామర్థ్యం 16.17 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటిమట్టం 5.80 టీఎంసీలుగా నమోదు అయ్యింది. అటు సరస్వతి(అన్నారం) బ్యారేజ్‌లోని 8 గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజ్ ఇన్ ఎ÷-లో 7,900 క్యూసెక్కులు, ఔట్ ఎ÷-లో 10,800గా ఉంది. అలాగే బ్యారేజీ పూర్తి సామర్థ్యం 10.87 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి మట్టం 6.01గా కొనసాగుతోంది.

# రాజ్యసభ సభ్యుడిగా లక్ష్మణ్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

లక్ష్మణ్‌ను తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ , బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ నాయకులు, మాజీ ఎంపీలు, తెలంగాణ బీజేపీ నేతలు, కార్యకర్తలు అభినందించారు. అనంతరం ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ... రాజ్యసభకు ఎంపిక చేసినందుకు జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ నుంచి ఎంపిక చేసినందుకు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశలు నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ వాదనను వినిపించడానికి యూపీ నుంచి తనను రాజ్యసభకు ఎంపిక చేసినట్లు తెలిపారు. జాతీయ నాయకత్వానికి తెలంగాణ పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. నాలుగు దశాబ్దాలుగా పార్టీలో పనిచేస్తున్నానని.. తనకు దక్కిన రాజ్యసభ అవకాశం కార్యకర్తలకు దక్కిన గుర్తింపు అని ఎంపీ చెప్పుకొచ్చారు. అనేక పదవుల్లో వెనకబడిన వర్గాలకు బీజేపీ ప్రత్యేక గుర్తింపు ఇస్తుందన్నారు. రాష్ట్రపతి కోటాలో దక్షిణాదికి పెద్దపీట వేస్తూ కేంద్రం నలుగురిని రాజ్యసభకు నామినేట్ చేసిందని తెలిపారు. బీజేపీ పేదలకు ప్రాధాన్యం కల్పిస్తున్న పార్టీ అని అన్నారు. తెలంగాణలో దోచుకున్నది చాలక జాతీయ స్థాయిలో దోచుకోవాలని కేసీఆర్ అభసు పాలవుతున్నారని వ్యాఖ్యానించారు. జాతీయ పార్టీ అని కేసీఆర్ పగటి కలలుకంటున్నారని అన్నారు. తెలంగాణ వాదిగా తెలంగాణ అంశాలను పార్లమెంట్ ముందుంచాలని జేపీ నడ్డా సూచించారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రధాని మోదీని ప్రశ్నించే స్థాయి లేదన్నారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం బీజేపినే అని స్పష్టం చేశారు. టీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ దిక్కు తోచని స్థితిలో ముందస్తు ఎన్నికలకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉండటానికి బీజేపి జమిలి ఎన్నికలను కోరుకుంటుందన్నారు. తెలంగాణ టీఆర్ఎస్‌లో కట్టప్పలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# పోడురైతులకు పట్టాలు ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

2021 నవంబర్ లో గిరిజనుల నుంచి దరఖాస్తులు స్వీకరించిందని చెప్పారు. అయితే ఇప్పటికే సమస్యలకు పూర్తి పరిష్కారం లభించలేదన్నారు. 2018 నవంబర్ 23న మహబూబాబాద్ బహిరంగ సభలో అవసరమైతే కుర్చీలు వేసుకొని మరీ పోడు రైతులకు పట్టాలు ఇస్తామన్న కేసీఆర్ హామీని సంజయ్ గుర్తు చేశారు. పట్టాలు ఇస్తామంటే, కుర్చీలు ఏర్పాటు చేయడానికి బీజేపీ, గిరిజనులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడానికి వీలుగా రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులతో పాటు ఫారెస్ట్ అధికారులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.

# వరంగల్ జిల్లా వ్యాప్తంగా జోరు వానలు

## పాకాల సరస్సులోకి భారీగా వరదనీరు

వరంగల్,జూలై8: వరంగ్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షం పడుతోంది. వరంగల్ నగరంతోపాటుగా జిల్లాలోని 13మండలాల్లో రెండు రోజులుగా వర్షం కురుస్తోంది. జిల్లాలో శుక్రవారం 186.6మి.మీ వర్షపాతం నమోదైంది. ఖానాపురం మండలంలోని పాకాల సరస్సులోకి 19అడుగులకు నీళ్లు చేరడంతో నర్సంపేట రైతుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాకాల ఆయకట్టు కింద ఇప్పటికే నారుమడుల్లో నారుపెరిగి నీటి కోసం ఎదురుచూస్తుండగా వర్షం పడడంతో రైతులను ఆదుకున్నట్లయింది. సరస్సులో తూము వరకు నీళ్లు వచ్చి చేరడంతో ఖరీఫ్ పంటకు ఢోకా లేకుండా లేదని రైతులు చెబుతున్నారు. పరకాల ప్రాంతంలోని చలివాగు ప్రాజెక్టులో నీళ్లు చేరడంతో పరకాల డివిజన్‌లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వర్ధన్నపేట నియోజకవర్గంలోని వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కావడంతో రైతుల్లో



హర్షం వ్యక్తమవుతోంది. శుక్రవారం ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 186.6 మి.మీ వర్షపాతం నమోదయింది. అత్యధికంగా సంగెం మండలంలో 33.8 మి.మీ, పర్వతగిరి మండలంలో 29.6, చెన్నారావుపేటలో 28.4, ఖానాపురం మండలంలో 21.2, దుగ్గొండిలో 14.2, నెక్కొండలో 13.2, వర్ధన్నపేటలో 12.2, నర్సంపేటలో 9.2 మి.మీ, వరంగల్ సిటీలో 9, రాయపర్తిలో 8, గీసుగొండ 4.2, నల్లబెల్లిలో 3.6 మి.మీ వర్షపాతం నమోదయింది.



రఘునాథపల్లి మండల కేంద్రంలో ఎ.ఎస్.ఆర్. గార్డెన్ లో తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి 70 వ జన్మదిన కార్యక్రమ సభలో ప్రసంగిస్తున్న తెరాస స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ మంద రమేష్.



దివంగత మహానేత ఉమ్మడి రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 73 వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతుల మీదుగా వేడుకలు జరిగింది. తదనంతరం ప్రభుత్వ హాస్పిటల్ కు కాంగ్రెస్ శ్రేణులతో వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు పంపిణీ

**మొయినాబాద్ జూలై 08 (ప్రజామంటలు):** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్



ఆధ్వర్యంలో శుక్రవారం అండపూర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 22 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మూడే రవి నాయక్ తెలిపారు. బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.... హైదరాబాద్ నుంచి ప్రతి సంవత్సరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, వార్షిక పరీక్ష ఫీజులు, పరీక్ష సామాగ్రి విద్యార్థులకు విద్య సాయం అందిస్తున్నందుకు స్కూలు తరపున, ఉపాధ్యాయుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు నాగేష్, మంజుల, స్వరూప పిఇటి సత్యనారాయణ, సంజీవ్ పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండల చల్ గల్ గ్రామంలో గంగమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమానికి హాజరై, బోనం ఎత్తుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్ల గంగ నర్సు రాజన్న, ఉప సర్పంచ్ పద్మ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు పుదరి శ్రీనివాస్, ఎఎంసీ వైస్ ఛైర్మెన్ ఆసిఫ్, ఎఎంసీ డైరెక్టర్ పులిశెట్టి శ్రీనివాస్, సత్తన్న, లక్ష్మణ్, నర్సయ్య, పెండెం శ్రీనివాస్, పట్టణ కార్మిక విభాగం అధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్, గంగారాం, శేఖర్, అజయ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

### లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి
## షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల జూలై 08 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో 26 మంది ఆడ



బిడ్డలకు షాది మూభారక్ పథకం ద్వారా మంజూరైన 26 లక్షల 3వేల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారుల ఇంటింటికీ వెళ్లి స్వయంగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, ఉపాధ్యక్షులు దుమల రాజకుమార్, మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, నాయకులు బాలే శంకర్, సమిండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు పంబల రాము, శివ కేసరి బాబు మేక పద్మావతి పవన్, ముస్లిం కమిటీ అధ్యక్షులు బారి, ఎఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ మోసిన్, ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య నాయకులు ముకేమ్, ఇతెమ్మద్, పిన్ను, కమాల్, అహమ్మద్, కమాల్, ఆసిఫ్ ఖాన్, ఫిరోజ్, ఇమ్రాన్, ఇర్షద్, మోయిజ్, రహీమ్, నాయకులు మోహన్, కృష్ణ, రాజేష్, వంశీ, పోచాలు, అరవపల్లి శ్రీను, గంగాధర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై
# అధిక ధరలను వెంటనే ఉప సంహరించుకోవాలి



**చిల్పూర్ జులై 08 (ప్రజామంటలు):** మండల తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అస్టెంట్ కాసార్ల రాజు కి వినతిపత్రం ఇచ్చిన అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా అదనంగా కొత్త కొత్త స్కీములు తీసుకువస్తూ ప్రజలను ఇంకా మభ్య పెడుతూ కేంద్రంలో బిజెపి. రాష్ట్రములో టిఆర్ఎస్ ప్రభుత్వాలు మల్లి అధికారంలోకి రావడానికి ఒక్కరినొక్కరు దూషించుకుంటూ కాలం గడుపుతు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిపించి కొత్త కొత్త హామీలతో ప్రజలను అక్కటుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు. ఉదయం లేవగానే తాగే అటువంటి పాల నుండి మొదలుకొని తినే అటువంటి కూరగాయలు. మంచి నూనె గ్యాస్ పెట్రోల్ డీజిల్ బట్టలపై ప్రజలకు అందుబాటులో లేకుండ జీఎస్టీ ల పేరుతో ప్రజలపై అనేక భారాలు మోపుతున్న అటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న ధరలను వెంటనే తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 24 గంటల విధ్యుత్, ఉచిత విద్య, రైతులకు రుణమాపి, డబుల్ బెదురూమ్ ఇండ్లు, ఎస్సీ ఎస్టీలకు మూడేకరాల భూమి, సన్న చిన్నకారురైతులు భూములు పట్టాలు చేసుకొనుటకు సాదాబైనామ కోసం అప్లికేషన్ పెట్టుకున్న అట్టి అప్లికేషన్ హామీలను వెంటనే ఆమాలు పర్చాలని, ఇచ్చిన హమీ లను నెరవేర్చి పని డిమాండ్ చేసినారు. ఉమ్మడి జిల్లాలో ఉండే ప్రజలకు అధికారుల సౌకర్యాలు లేక దూరంగా వెళ్లవలసి వస్తుందని చిన్న మండలాలు చేసి అన్ని సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రావాలని ప్రభుత్వం చెప్పుతుంది. కాని చిల్పూర్ పోలీస్ స్టేషన్, స్టేషన్ ఘనపూర్ సి.ఐ. పరిధిలో ఉండేది, కాని కొద్ది రోజుల నుండి రఘునాథపల్లి సి.ఐ. కి భాద్యతలు అప్పగించారు, సిఐ దగ్గరకు వేల్లావలసి వస్తే రఘునాథపల్లి కి దగ్గరకు వెళ్ళ వలసి వస్తుంది. చిల్పూర్ నుండి కనిసం 20 కిలోమీటర్లు పోవాల్సిందే కావున ప్రజల ఇబ్బందులను పోలీస్ శాఖ అధికారులు వెంటనే చిల్పూర్ కి ప్రత్యేకంగా సి ఐ నీ కేటాయించి ప్రజలకు ఇబ్బంది లేకుండ చూడాలని లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చెపడుతామని డిమాండ్. చేశారు ఈ కార్యక్రమంలో పోలు శ్రీనివాస్. సాదం రాజు (గోటాలు) సాదం రామ రాజులు పాల్గొన్నారు.

**డిమాండ్స్:**
కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న వంట నూనె గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి. పాలు మరియు ప్రజల వాడకంపై జీఎస్టీ నీ వెంటనే ఉపసంహరించుకోవాలి. రైతులకు ఎరువులు పురుగుల మందుల పై సబ్సిడీని కొనసాగించాలి. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పెట్రోల్ డీజిల్ సుఖం వెంటనే తగ్గించాలి. రైతులు ధరణి పై అనేక సమస్యలతో సతమతమవు తున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలి. ప్రతి గ్రామంలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు అందించాలి. ఎస్సి. ఎస్టి లకు మూడెకరాల భూమి పంచాలి. వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరా చేయాలి. భూములు లేని వారందరికీ ప్రభుత్వ భూములు పంచాలి. చిల్పూర్ మండల కేంద్రంలో యంపిడిఓ, యంఆర్ఓ, వ్యవసాయ శాఖ, పోలీస్ స్టేషన్ లను వెంటనే నిర్మించాలి. రైతులకు బ్యాంక్ ద్వారా రుణాలుమంజూర్ చేయాలి. గతంలోనీ రుణాలను మాపి చేయాలి. చిల్పూర్ పోలీస్ స్టేషన్ ను రఘునాథ్ పల్లి సిఐ కి ఆటాచ్డు ను వెంటనే ఉపసంహరించుకొని ప్రత్యేకంగా చిల్పూర్ లోనే సీఐ ని ఏర్పాటు చేయాలని డిమాండ్స్ తెలిపారు.

### సికింద్రాబాద్ లోని చారిత్రాత్మకమైన
# శ్రీ ఉజ్జయిని మహంకాళి జాతర

**17వ తేదిన బోనాలు,**

**18న రంగం, అంబారి ఊరేగింపు**



**సికింద్రాబాద్ 08 జూలై (ప్రజామంటలు):** ఈ నెల 17 వ తేదీన జరిగే సికింద్రాబాద్ లోని చారిత్రాత్మక మైన శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, హోంమంత్రి మహమూద్ అలీ లతో కలిసి 17 న జరిగే అమ్మవారి బోనాలు, 18 న జరిగే రంగం, అంబారీ పై అమ్మవారి ఊరేగింపు నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలు అంటే ఒకప్పుడు కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్ లకు మాత్రమే పరిమితమైనాయని, నేడు అవి విశ్వవ్యాప్తం అయ్యాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గత రెండు సంవత్సరాలు కరోనా మహమ్మారి కారణంగా నిర్వహించలేదని తెలిపారు. ఈ సంవత్సరం బోనాలను ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం 15 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బోనాల ఉత్సవాల సందర్భంగా 100 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ సంవత్సరం బోనాల కు గతంలో కంటే అత్యధిక స్థాయిలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా పటిష్టమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే గోల్కొండ బోనాలు ప్రారంభమైనాయని, అక్కడ కూడా అంచనాలను మించి భక్తులు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 5 వ తేదీన జరిగిన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణానికి సుమారు 8 లక్షల మంది వరకు హాజరైనారని తెలిపారు. మహంకాళి బోనాలకు కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని చెప్పారు. మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించేందుకు వచ్చే మహిళలకు ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం 1500 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలకు అదనంగా మరికొన్ని కెమెరాలను తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈవ్ టీజింగ్ నివారణ కు ప్రత్యేక షీ టీం లను కూడా నియమించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వాటర్ వర్క్స్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అందించేందుకు 6 లక్షల వాటర్ ప్యాకెట్ లు, 25 వేల వాటర్ బాటిల్స్ ను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 3 ప్రాంతాలలో వైద్య శిభిరాలను ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసేందుకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్న దక్కన్ మానవ సేవాసమితి, ఆర్య సమాజ్, స్కౌట్ గైడ్ వారు అందిస్తున్న సేవలను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పలువురు ఏర్పాట్లపై చేసిన సూచనలకు స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.... బోనాల ఉత్సవాలు ఎంతో గొప్ప పండుగ అని, దీనిని ప్రజలు సంతోషంగా జరుపుకోవాలనేది ముఖ్యమంత్రి ఆలోచన అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అనేక దేవాలయాలు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. బోనాల ఉత్సవాలకు గొప్పగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ప్రైవేట్ దేవాలయాలకు కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిహెచ్ఎం సి కమిషనర్ లోకేష్ కుమార్, సీపీ సీవీ ఆనంద్, వాటర్ వర్క్స్ ఎండీ దాన కిశోర్, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, నార్త్ జోన్ డీసీపీ చందన దీప్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, ఆర్డీఓ వసంత కుమారి, మహంకాళి దేవాలయ ఈఓ మనోహర్ రెడ్డి, కార్పొరేటర్ లు చీర సుచిత్ర, శ్రీకాంత్, మహేశ్వరి, హేమలత, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, మహంకాళి ఏసీపీ రమేష్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రంగారావు, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీసీ ముకుందరెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎమ్ రమణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ పద్మనాభరావు, ఐ అండ్ పి ఆర్ రీజనల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జయరాం మూర్తి, దక్కన్ మానవ సేవా సమితి, ఆర్య సమాజ్ తదితర సేవాసంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు

**త్రాగేందుకు ఎంతో సురక్షితం**

**హుజురాబాద్ జూలై 08 (ప్రజామంటలు):** మిషన్ భగీరథ త్రాగునీటిలో అనేక ఖనిజ లవణాలు ఉన్నాయని ఈ నీరు తాగేందుకు ఎంతో సురక్షితమని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. శుక్రవారం మండలంలోని సింగాపురం గ్రామంలో మిషన్ భగీరథ నీటి నాణ్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మినరల్ వాటర్ నీటికి, మిషన్ భగీరథ నీటికీ మధ్య గల తేడాలను పరీక్షల ద్వారా ప్రయోగాత్మకంగా ప్రజలకు వివరించారు. మినరల్ వాటర్ లో ఎటువంటి ఖనిజలవనాలు ఉండవని తెలిపారు. మిషన్ భగీరథ నీటిలో అన్ని రకాల మినరల్స్ ఖనిజ లవణాలు ఉంటాయని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఆర్వో వాటర్ మానవాళికి అహానికరమని, మిషన్ భగీరథ నీరు ఆరోగ్యకరమని తెలిపారు. ప్రజలంతా మిషన్ భగీరథ నీరును తాగేందుకు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మిషన్ భగీరథ ఇంట్రా వాటర్ గ్రిడ్ డిఈ, ఏఈ లు, ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యకరమైన వాతావరణం కలిపించడమే కేసీఆర్ లక్ష్యం

**వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య**

**రుద్రంగి జూలై 08 (ప్రజామంటలు):** భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యకరమైన



వాతావరణం కల్పించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం మని వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య అన్నారు. శుక్రవారం మహిళా భవన ఆవరణలో నిర్వహించిన మహిళా సంఘాలకు మొక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గోని ఎంపీడీవోతో కలిసి మొక్కలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య మాట్లాడుతూ.... మహిళా సంఘాలతో పాటు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు అయితేనే లక్ష్యం సిద్దిస్తుందని అన్నారు. అడవులకు పర్యావరణానికి అంతర్గత సంబంధం తెలిసిందేనని సరైన పచ్చదనం ఉంటేనే వాతావరణం అదుపులో ఉంటుందని సకాలంలో వర్షాలు పడతాయని తెలిపారు. గతంలోనూ నాటిన హరితహారం ఫలాలు అందటం మొదలైందని రోడ్ల వెంట, పార్కుల్లో, తగిన రక్షణ, నీటి వసతి ఉన్న ప్రాంతాలు, స్కూళ్లు, కాలేజీల్లో పెరిగిన పచ్చదనం కంటినిండా కనిపిస్తోంది అన్నారు. ప్రజల్లో మొక్కల పెంపకంపై వచ్చిన అవగాహన పెద్ద విజయమని, ఇంటికి ఆరు మొక్కలు పెంచాలన్న ప్రభుత్వ నినాదం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్, కార్యదర్శి బాబు, ఐకేపీ సిబ్బంది పరుశురాం, టీఏ ధనుంజయ్, తిరుపతి, మహిళా సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల లో వైయస్సార్ జయంతి వేడుకలు

**కోరుట్ల టౌన్ 08 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్ రాజశఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



వైయస్సార్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజు వైఎస్సార్ సేవలను కొనియాడారు. తెలుగు రాష్ట్రాల ప్రజల తరుపున వైయస్సార్ కు భారత రత్న అవార్డు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏక కంఠంతో భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం.ఏ. నయీమ్, ప్రధాన కార్యదర్శులు తుపాకుల బాజన్న, బన్న రాజేశం, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు పసుల కృష్ణప్రసాద్, మండల ఎస్. సి. సెల్ అధ్యక్షులు మంథని గంగనర్సయ్య కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, పట్టణ సహాయ కార్యదర్శులు ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్త, మ్యాదరి లక్ష్మణ్, నజ్జు, అసద్, ఎన్నం రమేష్, జబ్బార్, వాసం అజయ్, శషి తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్ పల్లి డిగ్రీ కాలేజీలో వీడ్కోలు వేడుకలు

**మెట్ పల్లి జూలై 08 (ప్రజామంటలు):** మనోహర్ గార్డెన్లో జ్ఞానోదయ డిగ్రీ కళాశాల డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు ఫేర్వెల్ పార్టీ ఘనంగా జరిగింది. విద్యార్థులు కళ నృత్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ మహాజన నర్సింలు మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసుకొని వెళ్తున్న అందరు ఉన్నత విద్య అభ్యసించాలని తద్వారా జీవితంలో ఉన్నత స్థానంలో చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు అన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... కరోనా లాంటి పరిస్థితులను అధిగమించి కళాశాల విద్యార్థిని విద్యార్థులు అనేక ర్యాంకు సాధించిన ఈ కళాశాల నుండి వెళు



తున్న విద్యార్థులు మంచి భవిష్యత్తు ఉంటుందని అదేవిధంగా ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చర్ల పెల్లి రాజేశ్వర్ గౌడ్, శివకుమార్, కమలాకర్, వేణుగోపాల్, దొంతుల రాజ్కుమార్, సాయి గౌతమ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసన

చిల్పూర్ జులై 08 (ప్రజామంటలు): కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మండల కేంద్రంలో యంఆర్ఓ కార్యాలయము ముందు కేంద్రం ప్రభుత్వ దిష్టి బొమ్మను కాల్చి నిరసన తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తో కలిసి జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %d% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి పాల్గొన్నారు.






ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిత బాలరాజు, చిల్పుర్ గుట్ట దేవస్థాన చైర్మన్ శ్రీధర్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు రజిత, నియోజకవర్గ నాయకులు ఆకుల కుమార్, రమేష్ నాయక్, గుర్రపు వెంకటేశ్వర్లు, వేంకట్ స్వామి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రంగు రమేష్, మరియు పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

**ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేసిన వాకింగ్ డీర్స్**

**ఉప్పల్ జూలై 08 (ప్రజామంటలు):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండల





పరిధిలోని మల్లాపూర్ వాకింగ్ డీర్స్ సభ్యులు తమ సేవాకార్యక్రమాలు పరంపర కొనసాగుతోంది. మల్లాపూర్ వాకింగ్ డీర్స్ లో ఉన్న 21 మంది సభ్యులు శుక్రవారం మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ పెన్సిల్ లు ఉచితంగా పంపిణీ చేసి తమ సేవా కార్యక్రమాలు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వాకింగ్ డీర్స్ చైర్మన్ అలవాల చక్రాధర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి బుక్స్ పెన్సిల్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకింగ్ డీర్స్ సభ్యులు చౌదరి పల్లి పర్వతాలుతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్సన్ విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ వాకింగ్ డీర్స్ చేస్తున్న సేవలను కొనియాడుతూ అభినందించారు. ఇలాంటి సేవలు కొనసాగించి వాకింగ్ డీర్స్ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని దేవేందర్ రెడ్డి తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కూడా ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. వాకింగ్ డీర్స్ చేసిన సేవలు ఉపయోగించుకుని విద్యార్థులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్యను అందిస్తాన్నామని కూడా వారు తెలిపారు. సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు తాము అండగా ఉంటామని, అన్ని విధాలుగా సహకారం అందిస్తామని సభ్యుడు చౌదరి పల్లి పర్వతాలు అన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ జూలై 08 (ప్రజామంటలు):** సమీకృత జిల్లా కార్యాలయాల భవన



సముదాయం వెనుక ఉన్న ఈ.వీ.ఎం. గోదామును జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య శుక్రవారం తనిఖీ చేశారు. మాసవారి తనిఖీలో భాగంగా తాళం వేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్ ను అదనపు కలెక్టర్ భాస్కరరావు తో కలిసి రెవెన్యూ సిబ్బందితో తలుపులు తెరిపించి కలెక్టర్ పరిశీలించారు. భద్రత లో ఏమాత్రం అశ్రద్ధ తగదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ.... సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారా? లేదా? అన్నది ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించాలన్నారు. సెక్యూరిటీ గార్డ్ విధులను అడిగి తెలుసుకున్నారు. ముందస్తు అనుమతి లేనిదే ఎవరినీ అనుమతించ రాదన్నారు. కలెక్టర్ వెంట జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ లు మధు మోహన్, కృష్ణవేణి జనగామ తాసిల్దార్ రవీందర్ ఎన్నికల విభాగం తాసిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పెన్షన్ అమలుకు విద్యుత్ ఉద్యోగుల చలో హైదరాబాద్

**జగిత్యాల జూలై 08 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ



తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యుత్ ఉద్యోగులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కు చెందిన విద్యుత్ ఉద్యోగులు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 1999 నుండి 2004 మధ్యలో ఉద్యోగం సాధించిన విద్యుత్ ఉద్యోగులకు 1980 చట్టం ప్రకారం పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు తమకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశానికి చంద్రకాంత్ రావు, ఎండి అజీజ్ అహ్మద్, రవిశంకర్, అభినయ్, నాగరాజు, శంకర్ తదితరులు విద్యుత్ ఉద్యోగులు తరలివెళ్లారు.

## కుమ్మర్ల ఆత్మ గౌరవ భవన పత్రాలు అందజేత

**జనగామ జూలై 08 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు ఆత్మగౌరవ భవన పత్రాలను హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి శిక్షణ




కేంద్రంలో కుమ్మర్ల ఆత్మ గౌరవ భవనానికి సంబంధించిన పత్రాలను ఆత్మ గౌరవ భవనం ట్రస్ట్ సభ్యుల సమక్షంలో మేనేజింగ్ ట్రస్టీ (చైర్మన్) నడికుడ జయంత్ రావు, ట్రస్టు సభ్యులకు కుమ్మర ఆత్మగౌరవ భవనం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, బిసి సంక్షేమ శాఖామంత్రి గంగుల కమలాకర్, పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎం.ఎల్.సి మదుసూదనాచారి, ఎమ్మెల్యే దానం నాగేందర్, జలవనరుల శాఖ చైర్మన్ వి. ప్రకాశ్, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం,కుమ్మర శాలి వాహన పెడరేషన్ ఎం.డి. బాలచారి, తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం తరుపున తెలిపారు. ధన్యవాదాలు తెలిపిన వారిలో ఆకారపు మోహన్, డా. రవి శంకర్, నేదునూరి కనకయ్య, ఏనుగు తల యాదగిరి, ఆకారం మనోహర్, రాము ఉన్నారు.

# అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి దారి ఎటు

**బిజెపి గూటికా..? కాంగ్రెస్ గూటికా..?**

**టిఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త రెడ్డి సామాజిక వర్గ నేతలకు బిజెపి గాలం**

**టికెట్ కేటాయింపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ..?**

**హుస్నాబాద్ నియోజకవర్గంలో నైరాశ్యంలో ఉన్న ప్రవీణ్ రెడ్డి వర్గానికి ఊరట...**




తెలంగాణ కాంగ్రెస్... టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలను బుజ్జగింపులతో లేదా ఇతర పార్టీలో అసంతృప్తితో ఉన్న వారితో మంతనాలు జరిపి కాంగ్రెస్..బిజెపి పార్టీలు ఢిల్లీ వేదికగా రాజకీయాలు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని..ప్రస్తుత సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి గత వారం రోజుల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టుగా వార్తలు చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ లో స్థానికంగా ఉన్నటువంటి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉన్న బొమ్మ శ్రీ రాం చక్రవర్తి ప్రవీణ్ రెడ్డి చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తు..రేవంత్ రెడ్డిని హైదరాబాద్ వెళ్లి మరి అనుచరగణం తో కలిసి విన్నవించారు. నియోజకవర్గంలోని మండల స్థాయి అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ తో పాటు ముఖ్య నాయకులంతా ప్రవీణ్ రెడ్డి చేరికను వ్యతిరేకిస్తూ సమావేశాలు నిర్వహించి నిన్నటి రోజున పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నీ నేరుగా కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని రోజులుగా చేరుతున్న వారంతా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో రేవంత్ రెడ్డి.. రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తున్నారని.. బీసీ సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాలను కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రభావితం లేకుండా చూడాలని ప్రయత్నం జరుగుతున్నట్టుగా రాష్ట్ర బీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. తెలంగాణలో ఉన్నటువంటి 119 స్థానాల్లో బీసీలకు 33 సీట్లు కేటాయించు సాంప్రదాయం కాంగ్రెస్ లో ఉంటే ఈసారి 50 సీట్ల వరకు ఇవ్వాలంటూ నినాదాన్ని తీసుకొస్తున్నటువంటి తరుణంలో బీసీ నాయకత్వం ఉన్న చోట.. రెడ్డి నాయకత్వాన్ని ప్రోత్సహించే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ అయిన తర్వాత టిడిపిలో ఉన్నటువంటి ఎన్టీరామారావు, చంద్రబాబు నాయుడు పార్టీలో బీసీలకు ప్రాధాన్యత ఇస్తే, అదే కోణంలో కాంగ్రెస్ లో కూడా బీసీలకు కూడా ప్రాధాన్యం కల్పిస్తారని ఆశించారు.. కానీ బీసీలు ఉన్న చోటనే ఎలాంటి సమస్యలు లేకున్నా కరీంనగర్ జిల్లాలో గెలిచే సీట్లలో కాంగ్రెస్ ఖాతాలో ఉన్నటువంటి నియోజకవర్గం హుస్నాబాద్ ఉండటంతో.. అలాంటి చోట ఉన్న నాయకత్వానికి మద్దతు ఇవ్వాల్సింది పోయి, రెడ్డి నాయకత్వాన్ని ప్రోత్సహించే పనులు చేస్తూ పార్టీ బలోపేతం కోసం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డిని చేర్చుకుంటున్నామంటూ హుస్నాబాద్ నాయకులకు పిసిసి వర్గం తెలపడం హాస్యాస్పదంగా ఉందనే విమర్శలు కాంగ్రెస్ క్యాడర్ లో ఆగ్రహావేశాలు రగుల్చుతున్నాయి. స్థానిక నాయకత్వమే వ్యతిరేకతను కనబరుస్తున్న సమయంలో ప్రజల్లో కూడా ప్రవీణ్ రెడ్డి యొక్క చేరిక పై నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. ప్రవీణ్ రెడ్డి కి గత ఎన్నికల్లో ఆశించినట్టుగా కాంగ్రెస్ టికెట్ రాకపోగా పొత్తులో భాగంగా సిపిఐ కి పోగ, అధికార పార్టీ ప్రలోభానికి..బ్యాంకు చేజారిపోతుందని పసిగట్టి ప్రవీణ్ రెడ్డి తెరాసలో చేరారని, తనకున్నటువంటి ముల్కనూర్ కోఆపరేటివ్ మిల్క్ డైరీ నుంచి పాల ఉత్పత్తి పై అలాగే పాలధారపై ప్రభుత్వం పశువుల పంపిణీ కూడా ఇక్కడి నుంచే చేయడం జరిగింది. అప్పుడు టిఆర్ఎస్ ప్రోత్సాహంతో పార్టీలో చేరిన ప్రవీణ్ రెడ్డి వెంట చెప్పుకోదగ్గ నాయకులు ఎవరు చేరకపోగా వారితో పోయినటువంటి వారికి కూడా కనీసం స్థానిక సంస్థల్లో ఒక్క టికెట్ కూడా ఇప్పించుకోలేదు. గెలిచిన అరకొర ఒకరిద్దరు నాయకులు కూడా వారి వ్యక్తిగత చరిష్మాతోనే గెలిచారు తప్ప ప్రవీణ్ రెడ్డి ప్రభావంతో కాదని, టిఆర్ఎస్ లో చేరిన రోజు నుంచి ప్రవీణ్ రెడ్డినీ దూరం పెట్టి.. అవకాశాల కోసం వెళ్ళినటువంటి ప్రవీణ్ రెడ్డిని ప్రోత్సహిస్తే ఎప్పటికైనా ముప్పు అని తెలిసిన స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆయన అనుచర గణం సైతం ప్రవీణ్ రెడ్డిని ప్రోత్సహించలేదని.. ఇదే అదనుగా భావించి భవిష్యత్తులో ప్రవీణ్ రెడ్డి టిఆర్ఎస్ నుంచి టికెట్ అడిగే అవకాశం కూడా ఉంటుందని భావించి ముందస్తుగానే కట్టడి చేశారనే ప్రచారం ఉంది. ప్రవీణ్ రెడ్డి పార్టీలో చేరి మూడు సంవత్సరాలైన టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. పాల్గొనే అవకాశం కూడా స్థానిక నాయకత్వం కల్పించలేదు. ఇక ప్రవీణ్ రెడ్డి మూడు సంవత్సరాల వరకు వేచి చూసి బలంగా ఉన్నటువంటి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరి మళ్లీ ఎలాగో టికెట్ సంపాదించి పోటీలో ఉండాలని భావించినప్పటికి.. ఆయన నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఇవ్వమని వారు పార్టీలో చేరిన కూడా ఎవ్వరము సహకరించమని, ఆయాన చేరిక మాకు ఇష్టం లేదని వారి చేరికకు మేము వ్యతిరేకమని.. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ప్రెస్ మీట్.. సామాజిక మాధ్యమాల్లో బహిరంగం గానే విమర్శించారు. వారం రోజుల నుంచి జరుగుతున్నటువంటి పరిణామాలు చూస్తూ ప్రవీణ్ రెడ్డి తీరును.. అవకాశవాద రాజకీయాలకు ఇకనైనా మానుకోవాలని గతంలో కూడా మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్నతో పాటు హుజురాబాద్ కు చెందిన కేతిరి సుదర్శన్ రెడ్డి లకు దక్కాల్సినటువంటి టికెట్లు ప్రవీణ్ రెడ్డి లాబీయింగ్ చేసి దక్కించుకోవడం అందరికీ తెలిసిందే. నాడు తను చేసినటువంటి రాజకీయమే తిరిగి దివంగత బొమ్మ వెంకన్న కుమారుడు శ్రీరామ్ పై కూడా చేయడం పద్దతి కాదని స్థానిక ప్రజలు బహిరంగనే చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గత రెండు రోజుల నుంచి తర్జనభర్జన పడుతూ ఈ వ్యతిరేకతను ఇలాగే కొనసాగితే కాంగ్రెస్లో చేరిక వలన నష్టమే తప్ప లాభం జరిగేది లేదని గమనించి తన మిత్రుడు.. కుటుంబ సభ్యుడు మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఇటీవల ప్రధాని మోడీ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. ఆయన ద్వారానే కేంద్ర సహాయక మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి ప్రవీణ్ రెడ్డి ఒక విషయం తెలుపగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే పార్టీలో చర్చిస్తామని.. ప్రవీణ్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో బిజెపి నుంచి బరిలో దింపి విజయం సాధించే దిశగా కృషి చేద్దామని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కిషన్ రెడీ చర్చించినట్లుగా సమాచారం దీనికి సానుకూలంగా ప్రవీణ్ రెడ్డి తో పాటు వారి వర్గీయులు కూడా మద్దతు తెలుపుతున్నారని తెలిసింది. బిజెపి పార్టీలో రెడ్డి నాయకత్వంకు మంచి అవకాశాలు దక్కుతాయని.. మీరు సిద్ధం కండి అని ప్రవీణ్ రెడ్డితో కిషన్ రెడ్డి మాట్లాడినట్లుగా కూడా ప్రచారం జరుగుతోంది. ఒకటి రెండు రోజుల్లో హుస్నాబాద్ పార్టీ ఫిరాయింపుల పంచాయతీ కొలిక్కి రానుంది ప్రవీణ్ రెడ్డి కూడా ఢిల్లీ స్థాయిలో తనకు ఉన్నటువంటి ఇన్ఫో సంబంధాలు కూడా వాడుతున్నట్లుగా తెలుస్తుంది. ఏది ఏమైనా మరో కొద్దీ నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే అవకాశం ఉండటంతో ఇప్పటి నుంచే హుస్నాబాద్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ప్రవీణ్ రెడ్డి బిజెపి లో చేరతారా.. లేక కాంగ్రెస్ లోకి లాబీయింగ్ చేసి వెళతారా అనేది తేలాలంటే మరో కొద్దీ రోజులు వేచిచూడాలి మరి.

# నేను ...కాకతీయ రాజును..

## (కవిత)

నేను
కాకతీయ రాజును
పాత కాలపు పాలకుడిని
కానీ పౌరుషానికి గురువును
శిలాతోరణం నా శిరస్సు
చెరువు నా దేహం
నాట్యం నా ఆరోగ్యం
తెలుగు నా తేజస్సు
సంక్షేమం నా చూపు
ఓరుగల్లు నా అడ్డా
ఖిలా వరంగల్ నా కీర్తి
రామప్ప నా కాంతి
వేయిస్తంభాలు నా బలం
శాసనాలు నా భవిష్యత్తు
పచ్చదనం నా మనస్సు
పాడి పంటలు నా మార్గం
నేను ఇప్పుడు వింటున్నాను
తెలంగాణ గడ్డ మీద
కాకతీయుల పాలన తీరు
పోత పోసినట్లుగా
అమలవుచున్నదని
మా అవ్వల ఆత్మగౌరవానికి
ఆసరా కిరణమైందని
పేద బతుకమ్మ పెండ్లికి
కళ్యాణ లక్ష్మి కానుక ఇస్తుందని
ఊరి చివర తొవ్వల మడికి
నీటి సైగలు అందుచున్నాయని
నీరసించి కూర్చున్న రైతన్నకు
ఆర్థికం అనే భంధువును
తోడుచేశారనిజి
కరువుల తండ్లాటలు పోగొట్టే
ప్రాజెక్టుల కాలజ్ఞానం రాశారని
ఆడ బిడ్డ కూర్చున్న చోటనే
భగీరథుడు బిందెలు నింపుచున్నాడని
నేను ఇప్పుడు చూస్తున్నాను
తెలివి గల పాలకుడి పట్టుదలకు
ప్రపంచమే చప్పట్లు కొడుచున్నదని

రచన:
జోగు అంజయ్య
జనగామజి
8008957480

## మల్లాపూర్ లో పద్మశాలి ఎన్నికలు ఏకగ్రీవం

**మల్లాపూర్ జులై 08 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల కేంద్రంలోని కెయంఆర్ గార్డెన్ లో పద్మశాలి జిల్లా అధ్యక్షులు



రుద్ర, శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మధు, రాష్ట్ర నాయకులు సాంబరి ప్రభాకర్, జక్కని కుందన్, గౌరవాధ్యక్షులు సిరిపురం రవీందర్ వారి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల పద్మశాలి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో మల్లాపూర్ మండల అధ్యక్షులుగా అయ్యోరి దశరథం, ప్రధాన కార్యదర్శిగా పెంబి మహేందర్, ఉపాధ్యక్షులుగా కట్టెకోల వివేకానందం, భూస భూమేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా చిప్ప రాజేందర్.కోశాధికారిగా గొల్లవృత్తి ని విజయ్ ప్రచార కార్యదర్శిగా మార్గం రాజేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయ్యోరి దశరథం మాట్లాడుతూ... పద్మశాలి ఐక్యత కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పద్మశాలి బంధువులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రాబోవు ఎన్నికల్లో పద్మశాలి ఐక్యతను చాటాలని అన్నారు. ఎన్నికకు సహకరించిన పద్మశాలి కుల బాంధవులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పద్మశాలి సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు సంఘసభ్యులు పాల్గొన్నారు.

## శంకరునికి సంతత అభిషేకం

**ధర్మపురి జులై 08 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలోని చంద్రశేఖర మందిరంలో శుక్రవారం సకాల వర్షాల కోసం అభయంకరుడైన



శంకరునికి ప్రత్యేక సంతత ధార పూజలు నిర్వహించారు. ఏటా రెండు రోజుల పాటు నిర్వహించే సాంప్రదాయ కార్యక్రమాలలో భాగంగా, శుక్రవారం ప్రారంభ దినాన, వేద విదులు గోదావరి నది నుండి నదీ జలాలను కొనితెచ్చి సంతత ధారగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. కరువు పరిస్థితులు కలుగ కుండా ఉండాలని, వానలు సకాలంలో, కురవాలని ప్రార్థిస్తూ 24గంటల పాటు సంతత ధార అభిషేకాలు నిర్వహించారు. ఇందులో మధు రామశర్మ, పెండ్యాల శంకర శర్మ, బాలకృష్ణశర్మ, మహేందర్ శర్మ, చంద్రశేఖర శర్మ, రాజేశ్ శర్మ, పెద్దంభట్ల విజయ్, పాలెపు దత్తాత్రి, పణతుల గుండయ్య, సంగనభట్ల దినేశ్, సునీల్, దేవల్ల సాయి, జన్నంచి కిష్టయ్య, గొల్లపల్లి కృష్ణ, ద్యామక్క శ్రీనివాస్, సంగనభట్ల సునిల్, కోటిదే శంకర్, పాత బాల చందర్, శ్రీనివాస్, మధు శంకర్, నరేందర్, ప్రశాంత్, దత్తాత్రి, కిష్టయ్య, తదితర వేదవిదుల ఆచార్యత్వంలో పూజలు నిర్వ హించారు. శనివారం మధ్యాహ్నం చంద్ర శేఖరునికి అన్న పూజాదులు నిర్వహించిన అనంతరం భగ వన్నామ స్మరణ గోపాల కాలువలతో, వందలాది భక్తులు గోదావరినదికి ఊరేగింపుగా వెళ్ళి మంగళ స్నానాలు ఆచరించి, ఆ తర్వాత అన్నదానం నిర్వహించ నున్నారు.

## తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా కట్కూరి రామయ్య నియామకం

**గొల్లపల్లి జులై 08 (ప్రజామంటలు):** మహానుబావులు మహత్మ జ్యోతిబాపు



పూలే, బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల కొనసాగింపులో బాగంగా ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి అధ్యక్షతన జేఏసి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా గొల్లపల్లి మండల కేంద్రానికి చేందిన కట్కూరి రామయ్యను నియమించినట్లు ప్రజాసంఘాల జేఏసి కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ప్రకటించారు. తదనంతరం పేట భాస్కర్ మాట్లాడుతూ.... రాజ్యాంగన్ని రక్షించుకోవడం, దళిత బహుజన ప్రజాసంఘాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ప్రావీణ్యం కలిగిన యువతను చైతన్య పరుస్తు పూలే అంబేద్కర్ ఆశయాలను గ్రామల్లోకి తీసుకవేళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కొండ వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షులు సంకెటి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్, నాయకులు రామడుగు తిరుపతి, శనిగరపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్ ఎన్రోల్ మెంట్ పై అవగాహన

**సికింద్రాబాద్ జులై 08 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని ఐడీహెచ్ కాలనీలో శుక్రవారం నూతన ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో



భాగంగా పలువురు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెరాస డివిజన్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేశన్ రాజు ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంతవరకు ఓటు హక్కు లేని వారు తమ పేరు నమోదు చేసుకోవాలని, బూత్ నంబర్ లు సరిచేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కె. శివకుమార్, శ్రీకాంత్, జీ. హెచ్.ఎమ్.సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయి అష్టలక్ష్మీ సేవ

**శ్రీసాయి సప్తాహ ఉత్సవంలో రెండో రోజు**



**సికింద్రాబాద్ జులై 08 (ప్రజామంటలు):** పద్మారావునగర్ లోని డా.సాయికుమార్ వ్యాధినివారణ ఆశ్రమ్ లో గురువారం ప్రారంభమైన శ్రీసాయి సప్తాహం ఉత్సవాలల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం శ్రీసాయిబాబా ఆలయంలో శ్రీసాయి అష్టలక్ష్మీ సేవ ఘనంగా జరిగింది. ఈ సేవలో వందలాది మంది సాయి భక్తులు పాల్గొన్నారు. ఈనెల 13న గురుపౌర్ణమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు గురువు డా. సాయికుమార్ బాబా పేర్కొన్నారు.

## మంకీ ఫుడ్ కోర్ట్ కై మండల అధ్యక్షులకు వినతి

**గొల్లపల్లి జులై 08 (ప్రజామంటలు):** గొల్లపెల్లి గ్రామంలో కోతులు అధికంగా వున్నందున గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ



ఇళ్లలో చొరబడినా విధాలుగా డ్యామేజి చేస్తునందున దీని విషయంలో అన్ని కులాల వారి సూచనల సలహాల మేరకు సర్వే నం. 58 షికం (బ్రామ్మని కుంట) లోమంకీ ఫుడ్ కోర్ట్ నిర్మించుటకు గొల్లపెల్లి మండల అధ్యక్షుల కు అన్ని కులాల వారు కలిసి కోతుల బెడద నిర్మూలనకు వినతి పత్రం ఇవ్వనైనది.

**వివరాలు:-**

గొల్లపెల్లి మండల కేంద్రంలో కోతులు ఎక్కువగా అవుతూ ప్రజల పై దాడి చేస్తు ఇల్లులోకి చొరబడుతూ గ్రామ ప్రజలను, బాట సారులను, పెద్దలను, పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రజల పై ఎగబడి దాడి చేస్తున్నాయి. ఒంటరిగా ప్రజలు బయటకు ఏదైనా పని పై వెళ్ళాలి అన్నా జంకుతున్నారు. కావున కోతల నివారణ విషయంలో గ్రామ ప్రజాలుపెద్దల సూచనలు మేరకు గ్రామములోని అన్ని కులస్తులు కలిసి సమాలోచన చేసి గొల్లపెల్లి గ్రామ శివారులోని సర్వే నం. 58 షికం పరంపోగు బ్రామ్మనికుంట లో సుమారు 2.00 ఎకరాలు మిక్కిలి విలువైన భూమి అక్రమార్కుని కబందాల్లో ఉంది. కావున ఇట్టి సర్వే నం. 58 షికం( బ్రామ్మని కుంట) లో సుమారు 2.00 రెండు ఎకరాల భూమి లో మంకీ పుడ్ కోర్ట్ కార్యక్రమానికి అనువుగా వున్నందున గ్రామస్తుల సలహా, సూచనల మేరకు గొల్లపెల్లి ప్రజలందరము కలిసి పెద్దలు గొల్లపెల్లి ఎంపిపి నక్క శంకరయ్య కు మరియు గొల్లపెల్లి ఎంపిడిఓ కు వినతి పత్రం ఇవ్వనైనది. ఇందులో గంగాధర మధుసూదన్, కొంద్ర చెంద్రయ్య తదితరులు గొల్లపెల్లి గ్రామ ప్రజల పక్షాన పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు మృతి

**తరిగొప్పుల జులై 08 (ప్రజామంటలు):** అప్పుల ఎక్కువ కావడంతో తనకు వున్న ఎకరం అమ్మిన కాని అప్పులు మ్పొత్తం చెల్లించలేక పోయాను. అనే మనస్థపాంతో కౌలు రైతు ఫ్యాన్ కు ఉరి వేసుకొనే చనిపోయాడు. మండలంలోని సోలిపురం గ్రామంలో పాండ్యల కనకయ్య వయస్సు 50 సం.లు. ఈ రైతుకు ఎకరం భూమి వుంది. ఈ భుమితో పాటు 15 ఎకరాల భూమి ని గత రెండు సంవత్సరములుగా కౌలు కు తీసుకుని 26 లక్షల



రూపాయలు అప్పులు చేసినాడు. తనకు వున్న భూమిని అమ్మితే 11 లక్షలు రాగా మిగిలిన 15 లక్షలు ఏవిధంగా తీర్చాలని రైతు మనస్థపాంతో తన ఇంటిలో ఉదయం ఎవరు లేని సమయంలో ప్యాను కు ఉరి వేసుకుని చనిపోయాడని ఎస్.ఐ డి. నరేష్ యాదవ్ తెలిపారు.

## దేవస్థాన భూములు దేవాలయానికే చెందాలి

**తరిగొప్పుల జులై 08 (ప్రజామంటలు):** గ్రామంలోని శ్రీ చెన్నకేశవ



స్వామి దేవస్థానంనకు చెందిన దేవాలయ భూమి సర్వే నెంబర్ 644 లోని ఏస్సి 2-35 జిటిఎస్ తామస్ గారు సుమారు 30 సంవత్సరాల నుండి అక్రమంగా సాగు చేసుకుంటూ దేవస్థానము నకు ఎలాంటి కౌలు చెల్లించడం లేదు. అట్టి భూమిని దేవస్థానము నకు స్వాధీనపరచు కోవడం జరిగింది. దేవస్థానం ఇట్టి భూమిని దెవాలయ అర్చకునికి, తాత్కాలిక చైర్మన్ నకు కౌలు దారులకు ఇచ్చుటకు అప్పగించనైనది.మరియు తరిగొప్పుల చెందిన దేవాలయ భూమి సర్వే నెంబర్ 265, 266 లోని 1.14 గుంటలు భూమిని శ్రీ ఖాతా కృపయా సుమారు 50 సంవత్సరముల నుండి అక్రమంగా సాగు చేసుకుని దేవస్థానమునకు ఎలాంటి సొమ్ము చెల్లించడం లేదు. ప్రస్తుతం అట్టి భూమిలో పంట సాగు చేసుకుంటున్నాడు. సదరు భూమిని కూడా దేవస్థానమునకు స్వాధీనం చేసుకున్న విషయం లో ఎండోమెంట్, పోలీస్, రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారుల సహకారంతో మోకా మీదికి వెళ్లగా, సదరు ఆక్రమణదారులు దేవస్థానమునకు కౌలు చెల్లించదనని అభ్యర్థించాడు. అట్టి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని కౌలు చెల్లింపు విషయంలో అందరి సమక్షంలో ఒప్పందం చేసుకో నైనది. ఈ కార్యక్రమంలో యం అనిల్ కుమార్, ఇన్స్పెక్టర్, వరంగల్ డివిజన్ అద్దంకి నాగేశ్వరరావు, ఈఓ, వై రత్నాకర్ రెడ్డి , ఈఓ అయినవోలు, కొత్తకొండ, పాలకుర్తి, జీడికల్, కొడవ టూర్ నవాబుపేట్ కు చెందిన దేవాలయ సిబ్బంది మరియు సంబంధిత పోలీస్, రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు

**జగిత్యాల జూలై 08 (ప్రజామంటలు):** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జగిత్యాల నియోజక వర్గ ఇంచార్జి కమిని గంగాధర్ అధ్వర్యంలో



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 73 వ జయంతి కి ఘనంగా నివాళు లు అర్పించారు. శుక్రవారం పలువురు నాయకులు దివంగత రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా కేంద్రీకృత సంక్షేమ కార్యక్రమాల రూపశిల్పిగా వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేశారు. ప్రజలు ఆయనను లెజెండరీ లీడర్‌గా గుర్తుంచుకుంటారు. మరెవ్వరికీ లేనంతగా ప్రజలతో మమేకమైన నాయకుడు. రైతులు, బడుగు బలహీన వర్గాల సాధికారత కోసం ఆయన ఎప్పుడూ కృషి చేశారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ, 104 మొబైల్ హాస్పిటల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, అభయ హస్తం, పెన్షన్ స్కీమ్ మొదలైన అనేక పథకాలను ప్రారంభించారు. రైతుల సంక్షేమం కోసం వైయస్సార్ యొక్క పథకాలు అపురూపమైనవి మరియు విద్య మరియు విద్యార్థుల సంక్షేమానికి ఆయన చేసిన కృషి కూడా సమాజంలో చెప్పుకోదగ్గ అంశం. నలుమూలల నుంచి ప్రజానాయకుడికి నివాళులర్పించారు.

## 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**ధర్మపురి జూలై 08 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షలలో 10/10 జీపీ సాధించిన ధర్మపురి మండలంలోని వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సన్మానించారు.



డా. రామకృష్ణ అధ్యక్షతన, ముఖ్య అతిథిలుగా సిఐ బిళ్ళ కోటేశ్వర, మున్సిపల్ ఛైర్మెన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందరపు రామన్న, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకు రాజన్న, చుక్క భీమరాజు హ,ప్రోగ్రాం చైర్మన్ గా జక్కు రవీందర్ హాజరయ్యారు. బిళ్ళ కోటేశ్వర్ విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, విద్యార్థుల గెలుపు వెనుక ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల కృషి చాలా ఉంది అని కొనియాడారు. లయన్ సంగణబాట్ల దినేష్ విద్యార్థికి 5000 రూపాయలు ప్రోత్సాహకం అందించారు. సెక్రటరీ లయన్ పైడి మారుతి, ట్రెసరర్ లయన్ సిరుపతి రాజన్న, లయన్ జక్కు దేవేందర్, లయన్ సర్జరావు, లయన్ రంగ హరనాథ్, లయన్ దినేష్ సర్, లయన్ ఇంటారపు రామన్న, లయన్ కొండ వినయ్, లయన్ సాయిని శ్రీనివాస్, లయన్ ఐ. రాంకిషన్, లయన్ పెద్దిశివ పాల్గొన్నారు.

## కాకతీయుల వైభవ చిత్ర ప్రదర్శనను సందర్శించిన జస్టిస్ చంద్రయ్య

**హైదారాబాద్ జులై 08 (ప్రజామంటలు):** కాకతీయుల వైభవాన్ని చాటిచెప్పేలా మాధపుర్లో గల 'చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యలరి' లో సాంస్కృతిక శాఖ వారు నిర్వహించిన పరదర్శనమానవ హక్కుల కమీషన్ చైర్మన్ జస్టిస్ జి చంద్రయ్య సందర్శించారు. కాకతీయ వైభావానికి ప్రతికలుగా నిలిచినా పలు చిత్రాలను జస్టిస్ చంద్రయ్య తిలకించారు. కాకతీయుల చరిత్ర పై పరిశోదన చేస్తున్న అరవింద్ ఆర్యన్, వారి సంస్థ టార్చ్ సభ్యులను పరిచయం చేస్తూ, ఆయా చిత్రాలను గురించి వివరించిన తీరుపై జస్టిస్ చంద్రయ్య హర్షం వ్యక్తం చేసారు. ఆ సంస్థ వారిని మరియు 'చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యలరి' పరిపాలనా అధికారి నరసింహ లను శాలువాలతో సత్కరించారు.



అనంతరం ఆదే ప్రాంగణం లో వైకుంట చారి నాణేల సేకరణకు సంబందించిన ప్రదర్శన ను జస్టిస్ చంద్రయ్య సందర్శించారు. వారు చేసిన అరుదైన నాణాల సేకరణ చూపుతూ, వాటిని గురించి క్లుప్తంగా వివరించారు శ్రీ వైకుంట చారి. వారిని జస్టిస్ చంద్రయ్య శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా అక్కడున్న వారితో మాట్లాడుతూ... జస్టిస్ జి చంద్రయ్య కాకతీయుల వైభవాన్ని గురించి పుస్తకాల్లో ఎంత చదివిన తక్కువే, ఇలాంటి ప్రదర్శనలను సందర్శించి చిత్రాలకు సంబంధించి అక్కడివారి వివరణ వింటే చాలు ఒక్క రోజులోనే చాల విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు. ప్రతి విద్యర్దునికి ఇక్కడి ప్రదర్శనను చూపితే మన పూర్వ వైభవం గురించి సులువుగా అవగాహన కల్పించొచ్చు అన్నారు. మానవ హక్కులల్లో ఒకానొక హక్కు 'గౌరవంగా బతకడం. అందులో బాగం - మన చరిత్రను గౌరవించడం, మన చరిత్రను గురించి తెలుసుకోవడం, మొదలైనవి అన్నారు. ఇటువంటి మహత్తరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న తెలంగాణా ప్రభుత్వం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మరపురాని మహానేత డాక్టర్ వై.యస్.అర్

హుస్నాబాద్ జూలై 08 (ప్రజామంటలు): హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై.యస్.ఆర్ .73వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి స్థానిక నాయకులు, అభిమానులతో కలిసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి మాట్లాడుతూ.... మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు మరువరాని మహానేత అని వారు చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు ప్రజా ఆదరణ పొందాయని ఈ



సృష్టి ఉన్నంతకాలం వారు ప్రజల మది లో నిలిచిపోతారని వారి ఆశయాలు కాంగ్రెస్ పార్టీ లోని నాయకులంతా కొనసాగించాలని అజాతశత్రువుగా నిలిచిన తన రాజకీయ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కొనియాడారు అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు మహా పాదయాత్రలో భాగంగా మన హుస్నాబాద్ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ ప్రాంతం కరువు ప్రాంతం ఇక్కడి ప్రజలు వరద కల కొరకు కోరగా నాకు తెలుసు మీ గుండె లాప్టాప్ అని కాదు వరద కాలువ వరద కాలువ అని కొట్టుకుంటుంది అని అన్నారు హుస్నాబాద్ ప్రాంతానికి గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టుతో పాటు ఓబులాపురం ప్రాజెక్టు కొరకు ఇచ్చిన మాట మేరకు పనులు ప్రారంభించారు గౌరవెల్లి ప్రాజెక్టు 60 శాతం పైబడి పనులు పూర్తి చేసుకుంది ఇప్పటికీ ప్రాజెక్టు మొదలై 15 సంవత్సరాలు గడుస్తున్నా ప్రాజెక్టును ప్రస్తుత పాలకులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు కానీ ఇదే జిల్లాలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాలుగు ప్రాజెక్టు పూర్తి చేశారు ప్రాంతంపై అభివృద్ధి ముసుగులో ప్రజలకు ఇష్టం లేకున్నా నియోజకవర్గాన్ని మూడు జిల్లాలకు విభజించి పరిపాలన సౌలభ్యం అంటూ ప్రాంత మనుగడ లేకుండా దెబ్బతీశారు, ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని చెప్పి నిర్వాసితుల పక్షాన ప్రతిపక్షాలు పనిచేస్తే ప్రతిపక్షలేని అడ్డుకుంటున్నాయని చెప్పి నియోజకవర్గంలోని మండలాల వారిగా అధికార టీఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టు పూర్తి చేయాలి అంటూ దీక్షలు చేయడం విడ్డూరం ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయలేని ఎమ్మెల్యే ప్రతిపక్షాలను ప్రాజెక్టుకు వ్యతిరేకం అని చెప్పేందుకే దీక్షలు చేపిస్తున్నారు తప్ప ప్రాజెక్టు పూర్తి చేయాలని ఉద్దేశంతో కాదు. ప్రాజెక్టు పై రాజకీయం చేస్తుంది టిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రాంత ప్రజలకు నీరు అందించాలని చెప్పని కృషి చేస్తుంది. ప్రతిపక్షాలు అని ప్రజలు గమనించాలి అని కోరారు. కీ.శే లు మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు కి వైయస్ రాజశేఖర్ రెడ్డి అప్పుడు వారి ద్వారానే ఇక్కడ ప్రాజెక్టుకు బీజం పడింది అలాగే డిగ్రీ కాలేజ్ గాని బస్ డిపో గాని ప్రాంతానికి అవసరమైనటువంటి సదుపాయాలను సమకూర్చగలిగారు. వైయస్ . తన తుది శ్వాస వరకు కూడా కాంగ్రెస్ పార్టీ లోనే ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎమ్మెల్యే గా చేసినవారు. అవకాశవాద రాజకీయల కొరకు పార్టీలు మారారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని చెప్పి పుట్టను పేర్చుకుంటే ఆ పుట్టలోకి పాము దొరికినట్టుగా అవకాశవాద రాజకీయం కొరకు మళ్ళీ ఈ పార్టీలోకి వద్దామని ప్రయత్నిస్తున్నారు. అలాంటి వారికి అవకాశాలు కల్పించకూడదని అధిష్టానాన్ని కోరాము వారికి కూడా భవిష్యత్తులో సహకరించమని కూడా తెలియజేస్తున్నాము, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరు కొనసాగిస్తుందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు డీసీసీ కార్యదర్శులు చిత్తారీ రవీందర్, హసన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి సత్యనారాయణ, పట్టణ - మండల అధ్యక్షులు అక్కు శ్రీనివాస్, బంక చందు, కౌన్సిలర్ లు చిత్తారీ పద్మ, వల్లపు రాజు, నాయకులు వెన్న రాజు, పూన్న సది, బూరుగు కిష్టస్వామి, శ్రీకాంత్ రెడ్డి, బాలయ్య, సావుల వెంకట్, సతీష్, భీక్య, రమేష్, కుమార్, రంజిత్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఢిల్లీ లో దోస్తీ గల్లీలో కుస్తీ

**బీజేపీ-తెరాస పార్టీ లు రెండు ఒక్కటే**

**కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎఆర్ అక్బర్**

కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎఆర్ అక్బర్ మాట్లాడుతూ.... కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ తెరాస నాయకుల వ్యవహార శైలి చూస్తుంటే మతి భ్రమించి మాట్లాడుతున్నట్టుగా అనిపిస్తున్నదాని తెరాస పార్టీ నాయకులు కేంద్రం ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారని ధర్నాలు చేస్తుంటే బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం బస్ చార్జీలు కరెంట్ చార్జీలు అంటూ పోటా పోటీ ప్రకటనలు ఇవ్వడం తోనే ప్రజలకు మీ పాలన ఎంత దుర్మార్గమైన పాలన ఉందో మీరే ప్రజలకు వివరించి చెబుతున్నారని సోయి లేకుండా ఉన్నారని ప్రజలు గుసగులాడుతున్నారని గత ఎనిమిది సంవత్సర కాలం గడుస్తున్న ఇచ్చిన ఏ హామీ నెరవేరింది లేదని వచ్చే ఎన్నికల్లో ప్రజలు నిలదిస్తారని ముందే గ్రహించి రెండు పార్టీ లనాయకులు ఒక్కటై ఒకరిమిధ ఒకరు విమర్శించు కుంటున్నారని కానీ ప్రజలు మీ నాటకాలు గ్రహించారని తెరాస నాయకులు కొట్టినట్టు చేస్తే బీజేపీ నాయకులు ఏడ్చినట్టు చేసి ప్రజల దృష్టి పెరిగిన ధరలపైనుండి మరల్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పోటా పోటీగా ధరలు పెంచుతూ ఇబ్బందుల పలు జేస్తూ ప్రజల జీవితలను భారంగా మారుస్తూ వాటి నుండి ప్రజల దృష్టి దారి మళ్లించాలని ఆడే నాటకమని ప్రతి పనీ శంకుస్థాపన చేయడం వదిలెయ్యడమ్ నిత్యకృత్యంగా మార్చుకున్నారని వందల కోట్లతో కొత్త ఫ్యాక్టరీలు తీసుకొస్తున్నాం అని చెబుతున్న నాయకులకు మూసి వేసి చెక్కర ఫ్యాక్టరీ కనబడుత లేదా రైతులంటే పట్టింపు లేదా అని అడిగారూ



ఒకరేమో 100 రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీ ప్రభుత్వ పరంగా తీసుకొని నడిపిస్తా అని ఎన్నికల్లో గెలిచి అదే 100 రోజుల్లో మూసివేసి ఘనత తెరాస పార్టీ దైతే పసుపు బోర్డ్ తెస్తా అని బండ్ పేపర్ రాసిచ్చి మాట తప్పిన బీజేపీ పార్టీ ఇంకా ఎన్ని మోసాలు చేస్తారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలను అని అన్నారు. తెరాస పార్టీలో బీజేపీ పార్టీ లో ఉన్న కార్యకర్తలు ఆత్మవిమర్శన చేసుకోవాలని ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే మీ నాయకులను నిలదీసి ప్రజల పక్షాణ నిలబడాలని ఒకవేళ మేము చెప్పేది అబద్ధమైతే కోరుట్ల కొత్త బస్టాండ్ వద్ద డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నపుడు కోరుట్లనియోజకవర్గా అభివృద్ధి ఏంటో తెరాస పార్టీ, బీజేపీ పార్టీ. ఎనిమిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధే ఏంటో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మీరు నిజంగా ప్రజలకు అభివృద్ధి చేసుంటే భయమెందుకని. చర్చకు ముందుకు రావాలని.తేదీ సమయం ఎట్లగు తెరాస బీజేపీ మీరెండు పార్టీ లు ఒకటే గనుక మిరే నిర్ణయించి చెప్పాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, యండి ఫాక్రోద్దీన్, అశోక్, నాయిమ్, అహ్మద్, సల్మాన్, ఆఫ్రోజ్. ముబిన్, ఫెరోజ్, స్దను తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ సమావేశం అధికారులపై తీవ్ర ఆగ్రహం

**గొల్లపల్లి జూలై 08 (ప్రజామంటలు)** ఎంపీడీవో నిలదీసిన సర్పంచ్ లు రవీందర్ శ్యామ్ గైరాజాతో కాళీ కుర్చీలు. అధికార సభ్యుల ఆగ్రహం. పల్లె ప్రగతి పనులపై మోక్షం లేదంటూ సభ్యులు ఆరోపణ. గొల్లపల్లి మండల సర్వసభ సమావేశం గైరాజరైన ఎక్స్చేంజ్, అటవీ శాఖల అధికారులు, అధికారులకు నోటీసులు గొల్లపల్లి మండలంలో పని చేస్తున్న పని శాఖల అధికారుల పైన తీరుపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అరకొర సభ్యులతో సమావేశం నిర్వహించగా అధిక శాతం సభ్యులు గైరాజులతో సమావేశం విలువ పోయింది. ప్రజా సమస్యలను చర్చించాల్సిన సభ్యులు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి మోక్షం ఎప్పుడు లభిస్తుందని ప్రజలు వాపోతున్నారు. మొదటి పల్లె ప్రగతి పనులు ప్రజా సమస్యలను పరిష్కరించాలని సర్వసభ్య సమావేశంలో సేవా దృష్టి తీసుకువచ్చిన ఇప్పటివరకు పరిష్కారం లభించడానికి సంబంధిత అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ మండలంలోని మండలంలోని చందోలు గ్రామ సర్పంచ్ అలిశెట్టి రవీందర్ విద్యుత్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గొల్లపల్లి ఎంపీ పి కార్యాలయంలో ఎంపీపీ నక్క శంకరయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరుపై ఆయా శాఖల అధికారులు సమీక్షలను చదివి వినిపించారు విద్యుత్ శాఖ ఏఈ దివాకర్ రావు విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్ష సమీక్ష చదువుతున్న క్రమంలో చందోలి సర్పంచ్ అలిశెట్టి రవీందర్ మొదటి విడత పల్లె ప్రగతి పనుల్లో లూస్ పోల్స్ అవసరమైన గుర్తించినప్పటికీ ఇప్పటివరకు వాటికి మోక్షం లేదని అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే పలు వార్డు స్తంభాలు వేశారు గాని లైన్ వేయడం మరిచారు దీనిపై పలుమార్లు సర్వసభ్య సమావేశంలో దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారం పరిష్కారం దొరకడం లేదని ఆగ్రహం చెందాడు. బోర్వెల్ మెకానికల్ ఇష్టారాజ్యంగా ఎంపీడీవో ఎంపీవోలు ఏకపక్షంగా ఎందుకు తీసేసారు అంటూ నిలేశారు బోర్వెల్ మెకానికల్ తీసేసి తమకు అదన భారాన్ని మోపడం



కాకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఒక విధానం ఉంటే ఇక్కడ ఎంపిడిఓ, ఎంపీఓ ఇస్తారాజ్యంగా వైరుస్తారని అర్పించారు. ఈజీఎస్ బిల్లులు సకాలంలో లబ్దిదారులకు చెల్లించకుండా అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని అసలు ఈ సభ సమావేశంలో ఎందుకు అధికారులే అంటూ రాపల్లి సర్పంచ్ నల్ల శ్యామ్ అధికార పనితీరుపై ఆగ్రహం చెందారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ప్రజా పనులను నిధులు మంజూరు చేస్తుందని అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా సవర్ణయంతో కృషి చేయాలని అధికారుల తీరు మార్చుకోవాలని లేకుంటే శాఖా పరమైన చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీపీ హెచ్చరించారు. ఆయా శాఖల అధికారులకు పంపించి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాగా ఇదిలా ఉండగా సర్వసభ్య సమావేశానికి శాఖ అటవీ శాఖ అధికారులకు తక్షణము నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో జనార్ధన్ ఎంపీపీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఓ కరుణ డిటి సుమన్ ఎంఈఓ జమున దేవి ఎపిఎం త్రివేణి ఐసిడిసిఎస్ సూపర్వైజర్ మమత, సర్పంచుల మండల శాఖ ప్రధాన కార్యదర్శులు రమేష్, రవీందర్ పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## హరిహరాలయంలో సామూహిక లలితా పారాయణం

**గోరింటాకు ఉత్సవం**



**జగిత్యాల జూలై 8 (ప్రజామంటలు):** పట్టణంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే శుక్రవారం సాయంత్రం శ్రీ లలితా దేవి చాలీసా సామూహిక పారాయణమును మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి చిత్రపటానికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానంతరం మహిళలు ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు ఉత్సవాన్ని నిర్వహించి ఒకరికొకరు చేతులకు వివిధ రకాల అయినటువంటి డిజైన్లతో గోరింటాకును అలంకరించుకున్నారు. మహిళా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ప్రజా ప్రతినిధులు

**రుద్రంగి జూలై 08 (ప్రజామంటలు):** రుద్రంగి మండలం మానాల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం వైస్ ఎంపీపీ పిసరి



భూమయ్య, తెరాస పార్టీ మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి పరిశీలించారు. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న మద్యాహ్నం భోజనం సక్రమంగా నడుస్తుందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం కాబట్టి మరిన్ని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని వంట చేసేటప్పుడు శుభ్రత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్ నాయక్, కార్యదర్శి బాబు, గజన్ లాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓరుగంటి జన్మదిన వేడుకలు

**ఆరు మండలాలలో సంబురాలు**

**మానకొండూర్ జులై 08 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గం ఆరు మండలాలు మానకొండూర్, తిమ్మాపూర్, కేషపట్నం, గన్నేరువరం, బెజ్జెన్కి, ఇల్లంతకుంట మండలాలలో వివిధ గ్రామాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ జన్మదిన వేడుకలు వోరగంటి యువసేన నాయకుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేకులు కటింగ్ చేసి, బాణసంచా కాల్చి



శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన సందర్భంగా ఓరుగంటి అభిమానులు పూజలు నిర్వహించగా, పాఠశాలలో పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు. మరి కొందరు అనాధ ఆశ్రమాలలో పండ్ల పంపిణీ, ముస్లిం మైనారిటీ సోదరులు మసీదులలో, దర్గాలలో క్రిష్టియన్లు చేర్చిలలో ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వోరగంటి యువసేన నాయకులు, యువజన సంఘాల నాయకులు, యువకులు, మహిళా సంఘాలు, మైనారిటీ మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మండలంలో బీభత్సం సృష్టించిన కారు

**ప్రమాదంలో మృతి చెందిన బాలిక లోహిని**

**తిమ్మాపూర్ జులై 08 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రం రాజీవ్ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదం జరిగింది. స్టేజి వద్ద రోడ్డు పక్కన నిల్చుని ఉన్న లోకిని శివాని (10) బాలికను కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్తున్న కారు అతి వేగంతో ఢీ కొనగా తీవ్ర



గాయాలైన బాలికను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎల్.ఎం.డి. ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకోగా కారు డ్రైవర్ పరరారిలో ఉండగా, కారును పోలీస్ స్టేషన్ తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజ్యసభ సభ్యుడిగా లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం

**ఢిల్లీ వెళ్ళి అభినందించిన మేకల సారంగపాణి**

**సికింద్రాబాద్ జులై 08 (ప్రజామంటలు):** బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. కే. లక్ష్మణ్ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ లోని రాజ్యసభ ఛాంబర్ లో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు లక్ష్మణ్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇటీవల ఆయనను ఉత్తర ప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేట్ చేస్తున్నట్లు పార్టీ హైకమాండ్ ప్రకటించిన విషయం విదితమే.



ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్ళిన సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ మేకల సారంగపాణి ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ తరుణ్ చుగ్, పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ బండి సంజయ్, నూతన ఎంపీ లక్ష్మణ్ లకు శాలువాలు కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించారు. డా. లక్ష్మణ్ భవిష్యత్ లో మరిన్ని పదవులు అధిష్టించాలని మేకల సారంగపాణి ఆకాంక్షించారు. హైదరాబాద్ కు చెందిన పలువురు నాయకులు ఈసందర్భంగా లక్ష్మణ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కి జోగిని శ్యామల వినతిపత్రం

**శివసత్తుల సమస్యలు పరిష్కారించాలని మనవి**

**సికింద్రాబాద్ జులై 08 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం సాంప్రదాయాలు, సంస్కృతులను గౌరవిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసంలో జోగిని శ్యామల ఆధ్వర్యంలో పలువురు శివసత్తులు



మంత్రిని కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఆషాడ బోనాల సందర్భంగా నగరంలోని వివిధ ఆలయాలలో అమ్మవార్ల కు బోనాలను సమర్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో తాము పలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రికి వివరించారు. తమకు దర్శనం సందర్భంగా ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అదేవిధంగా తమకు ప్రత్యేక పాసులను మంజూరు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నెల 17 వ తేదీన జరిగే మహంకాళి బోనాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి నిర్దిష్టమైన సమయం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో దుర్గా రమేష్, తిరుమలేష్, సంధ్య, రాధిక, ప్రీతి, రమా, రాజు, రాము తదితరులు ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com